విశాలాంధ్ర
కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు
శుక్రవారం 30 మే 2025 8 పేజీలు

ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రకు 'యోగాంధ్ర'

- ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా ముందడుగేద్దాం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): ఆరోగ్య ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమం ముందుకెళ్తోందని, ఇదే స్ఫూర్తితో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సమష్టిగా అడుగులేద్దామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పిలుపునిచ్చారు. ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా పోలీస్ కమిషనరేట్, విజయవాడ నగర పాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీసు థీమ్ యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ పాల్గొని సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. అనంతరం సీఎస్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సంతోషకరమైన సమాజ నిర్మాణం లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 వరకు రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, అప్పటికి కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పించేలా ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,25,000 మంది యోగా ట్రైనర్లు నమోదు చేసుకున్నారని, వీరి సహాయంతో ప్రజలకు యోగాపై అవగాహన కల్పించడంతో పాటు యోగాసనాలు నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. 26 జిల్లాల్లో 26 థీమ్‌లతో యోగాంధ్ర

మిగతా 2 లో ...

రేషన్ సరుకులు పంపిణీకి
సిద్ధం చేయాలి

కలెక్టర్ జి లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: మండల లెవల్ స్టాక్ పాయింట్ నుండి శుక్రవారం నాటికి నిత్యావసర సరుకుల పంపిణీ పూర్తి చేసి రేషన్ దుకాణాల నుండి సరుకుల పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీ పున:ప్రారంభం నేపథ్యంలో గురువారం విజయవాడ రూరల్ గొల్లపూడి ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద సరుకుల లోడిరగ్ ప్రక్రియను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గొల్లపూడి ఎంఎల్‌ఎస్ పాయింట్ గోదాములో ఉన్న నిత్యవసర సరుకులను పరిశీలించి, ఎంఎల్‌ఎస్ పాయింట్ నుంచి చౌక ధరల దుకాణాలకు సరుకుల పంపిణీ, రవాణా ఛార్జీలు, హమాలీలకు చెల్లింపులు తదితర వివరాలను అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విజయవాడ, మైలవరం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు, విసన్నపేట, ఎంఎల్‌ఎస్ పాయింట్ల పరిధిలో 957 రేషన్ దుకాణాల ద్వారా సుమారు 8,929 టన్నుల బియ్యాన్ని, సుమారు 260 టన్నుల పంచదార కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ పంపిణీకి చర్యలు తీసుకునేలా ఆదేశించామన్నారు. ఎంఎల్‌ఎస్ పాయింట్ గోదాము నుండి రేషన్ దుకాణాలకు సరుకుల పంపిణీలో ఎటువంటి అవకతవకలకు పాల్పడిన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట డిఆర్‌వో ఎం. లక్ష్మీనరసింహం సంబంధిత అధికారులు ఉన్నారు.

హామీల అమలుకు పోరు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజలకు ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు జరిపేంత వరకు పోరు కొనసాగిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై కూడా పోరాడాలని అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కమిటీ సమావేశం సీనియర్ నాయకులు కొల్లి రంగారెడ్డి అధ్యక్షతన గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో గురువారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తరువాత ప్రజా, రైతు, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక నిరంకుశ విధానాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు బతకలేని విధంగా

మిగతా 2 లో ...

2న ధర్నాను జయప్రదం చేయండి

సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలో అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని, నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూన్ 2న తాలూకా సెంటర్‌లోని తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్నాకు

మిగతా 2 లో ...

నేరాల నియంత్రణకు
కృషి చేయండి

ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్‌కుమార్

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాలో నేరాల నియంత్రణకు కృషిచేయాలని, ప్రజల సమస్యలు పరిశీలించి పరిష్కరించాలని, పెండింగ్ కేసులు లేకుండా చూడాలని సిబ్బందిని ఏలూరు రేంజ్ ఐజిపి జివిజి అశోక్ కుమార్ ఆదేశించారు. కృష్ణాజిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఏలూరు రేంజ్

మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ హామీల అమలుకు పోరు

నిత్యవసర సరుకుల ధరలు పెరిగిపోయాయన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో మరో పెనుభారాన్ని ప్రజలపై వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ప్రజాధనాన్ని దోచుకొని తన మిత్రుడైన ఆదానికి అప్పజెప్పడానికే స్మార్ట్ మీటర్లు బిగించే కార్యక్రమం ప్రారంభించారని దుయ్యబట్టారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో స్మార్ట్ మీటర్లు బిగించారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ వారి సంపదను పెంపుదల చేస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. దేశ ప్రజల పరిస్థితిని, ఆర్థిక స్థితిగతులను మాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగస్తులు, ప్రజలను పాతాళానికి తొక్కేస్తున్నారని జంగాల విమర్శించారు. నరేంద్ర మోదీ అధికారం చేపట్టిన తర్వాత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందారని అన్నారు. ముఖ్యంగా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పెట్టుబడిదారులు, కార్పొరేట్ వ్యవస్థలకు వత్తాసు పలుకుతూ వారి సంపదను పెంచుతూ రైతు, కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. కార్మికులంతా ముక్తకంఠంతో మోదీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై మరో విప్లవాత్మకమైన పోరాటం చేసేందుకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉచిత గ్యాస్, ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ప్రజా సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరించారు. పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన కూటమి ప్రభుత్వ హామీని తక్షణమే అమలు చేయాలని, అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూన్ 2వ తేదీన తహశీల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నాలో అర్జీదారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నియోజకవర్గ నాయకులు ఆరేటి రామారావు, రెంటాల కుమారి, షేక్ గౌస్, కూసం నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2న ధర్నాను జయప్రదం చేయండి

సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోట మాల్యాద్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు పట్టణాల్లో ఒక సెంటు, గ్రామాలలో సెంటున్నర స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజా ఆమోగ్యం లేని ప్రాంతాలలో కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వడం ద్వారా ఇళ్లు పూర్తి చేసుకోలేక లక్షలాది మంది పేద ప్రజలు ఇంటి నిర్మాణం చేపట్టలేదని గుర్తుచేశారు. అనేకమంది అప్పులు చేసి నిర్మాణాలు చేసుకున్నారని చెప్పారు. నాటి నుంచి సీపీఐగా పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాలలో మూడు సెంట్లు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల కేటాయించాలని ఆందోళనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం అధికా రంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని పేదలందరికి పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ అధికారం చేపట్టి సంవత్సరం కావస్తున్నా ఆ హామీని నిలబెటు కోలేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ ఆధ్వర్యంలో అర్హులైన పేదల నుంచి అర్జీలు స్వీకరించి తహశీల్దార్ కార్యాలయాల్లో, సచివాలయాల్లో అందజేయడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన లేదని ఇచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులకు ఇంటి స్థలం కేటాయించేందుకు ముందుకు రాకపోవడంతో 2న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పేదలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కమిటీ సభ్యులు ఆకిటి అరుణ్ కుమార్, రావుల అంజిబాబు, మంగా శ్రీనివాసు, చల్లా మరియదాసు, సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రకు 'యోగాంధ్ర'

ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని.. రైతులు, కార్మికులు, ఉపాధి హామీ శ్రామికులు, సీనియర్ సిటిజన్స్, విభిన్న ప్రతిభావంతులు.. ఇలా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేసేందుకే ఈ థీమ్ యోగాను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లోనూ యోగా విశిష్టతను వివరించి, అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకు ప్రతిజిల్లాలో నాలుగైదు చొప్పున పర్యాటక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. థీమ్ యోగాంధ్రలో భాగంగా గురువారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన పోలీస్ థీమ్ యోగా కార్యక్రమం విజయవంతమైందని.. ఇదే స్ఫూర్తితో యోగాంధ్ర విజయవంతానికి కృషిచేద్దామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్రకు విశేష స్పందన: ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు

ఈ నెల 21న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన యోగాంధ్రకు విశేష స్పందన లభిస్తోందని.. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో భాగస్వాములవుతూ యోగా ఔన్నత్యానికి వన్నె తెస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం) ఎం.టి.కృష్ణబాబు అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ యోగాభిలాషులు నమోదు చేసుకుంటున్నారని, కొన్ని జిల్లాల్లో లక్ష్యానికి మించి ఔత్సాహికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వివరించారు. భూ పరిపాలన చీఫ్ కమిషనర్, ఎన్‌టీఆర్ జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి అందించిన విలువైన యోగా సంపదపై ప్రతిఒక్కరూ అవగాహన కల్పించుకొని, రోజువారీ జీవితంలో యోగాతో అనుసంధానమై సుసంపన్న జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. యోగాచరణను ఏ ఒక్క రోజుకో పరిమితం చేసుకోకుండా జీవితాంతం ఓ మంచి అలవాటుగా కొనసాగించాన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్రలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజూ యోగాసనాల కార్యక్రమాలు జరుగుతున్నాయని, బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లోనూ థీమ్ యోగాను నిర్వహిస్తున్నామని, ఇప్పటికే పాత్రికేయులు, యోగా శిక్షణ సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, వాహన చోదకులు తదితరులతో థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో యోగాలో భాగంగా గాంధీ హిల్‌పై యోగాసనాల అభ్యసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగిలిన పర్యాటక ప్రాంతాల్లోనూ నిర్వహిస్తామని.. ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 15 లక్షల మందికి యోగాను చేరువచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఎన్‌టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు మాట్లాడుతూ శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్నీ సొంతం చేసే యోగా ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆచరించేలా ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పోలీసు శాఖ భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో దాదాపు అయిదువేల మంది పోలీసు అధికారులు, సిబ్బంది, యోగా ఔత్సాహికులతో నిర్వహించిన పోలీసు యోగాంధ్ర విజయవంతానికి కృషిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవా దాలు తెలియజేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం కమిషనర్ జి.వీరపాండ్యన్, ఆయుష్ డైరెక్టర్ కే.దినేష్ కుమార్, విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, హెచ్‌ఎం, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.రాజకుమారి, ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఏపీఎస్‌పీ ఐజీ రత్నకుమారి, డీసీపీ కేజీవి సరిత, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డాక్టర్ వి.రాణి, ఆయుష్ అధికారి డాక్టర్ రామత్లేహి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై.రత్న ప్రయదర్శిని, తదితర అధికారులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు కృషి చేయండి

ఐజిపి జివిజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు కలిసి ఈ తనిఖీ నిర్వహించారు. వార్షిక తనిఖీకి విచ్చేసిన ఐజిపికి ఎస్పీ స్వాగతం పలికారు. పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలుకగా పోలీస్ జాగిలం పుష్పగుచ్ఛం అందజేసి గౌరవ వందనం చేసింది. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నేరాల నియంత్రణకు ఉపయోగ పడుతున్న డ్రోన్ కెమేరాలను పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీస్ కార్యలయ ఆవరణలో మొక్కలు నాటి కార్యాలయ ఆవరణ పచ్చదనంతో నిండాలని, ఫిర్యాదుచేయడానికి వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించాలన్నారు. కార్యాలయంలో సెక్షన్లవారీగా నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించి, అప్‌టేడ్‌గా ఉంచుకోవాలని తెలిపారు. తనిఖీలో భాగంగా డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డ్ బ్యూరో, డిటిఆర్‌బి, స్పెషల్ బ్రాంచ్, ఐటీకోర్, ఫింగర్ ప్రింట్ విభాగం, హోంగార్డ్స్ విభాగం, డాగ్ స్క్వాడ్ విభాగాల రికార్డులను పరిశీలించిన పిదప పనితీరును మెరుగుపరచుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గురించి సూచించారు. అపంతరం మీడియాతో మాట్లాడుతూ కృష్ణాజిల్లా పోలీస్ శాఖ పనితీరు సంతృప్తికరంగా ఉందని, దానికి కృషి చేస్తున్న ఎస్పీ గంగాధర్, ప్రతి పోలీస్ అధికారులను, సిబ్బందిని ఐజి అశోక్‌కుమార్ అభినందించారు. రికార్డులన్ని సక్రమంగా నిర్వహిస్తూ పని పెండింగ్ లేకుండా చేస్తున్నారని, నేరాల నియంత్రణకు డ్రోన్ కెమేరాలు విశిష్ట కృషి చేస్తున్నాయని, వాటిని విశిష్టంగా వినియోగిస్తున్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. స్థానికుల సహకారంతో నాలుగు వేలకు పైగా సీసీ కెమేరాలు అమర్చినట్లు, రహదారి ప్రమాదాలు నివారించేందుకు వీలుగా హెచ్చరిక బోర్డులను, బారీగెడ్స్, రేడియం స్టిక్కర్లుతో డ్రమ్ములు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు విశిష్ట కృషి చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు, మత్తుపదార్థాలు, గంజాయి వినియోగాన్ని నివారించేందుకు నిఘా ఏర్పాటు చేసి కూకటి వేళ్లతోపెకలించేలా చర్యలు చేపడుతున్నామని, మత కల్లోలాలు రెచ్చగొట్టేలా వ్యవహరించేవారిని కట్టడి చేసేందుకు ప్రత్యేక టీం ఏర్పాటు చేసి చర్యలు చేపట్టామని, ప్రజల రక్షణ పోలీస్ శాఖ తరుపున అహర్నిసలు కృషి చేస్తున్నామని, ఏదైనా సమస్య వస్తే క్షణమాత్రం ఆలస్యం చేయకుండా పోలీసు వారికి సమాచారం అందచేసి రక్షణ పొందాలన్నారు. పోలీస్ కార్యాలయంలో హెూంగార్డ్ యూనిట్ ఆఫీస్, ఇండోర్ షటిల్ కోర్టు, బ్యాట్‌మెంటెన్ కోర్టులను పరిశీలించి అధికారులను అభినందించారు.

పూడికతీత పనులు వేగవంతం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వర్షం నీరు రోడ్ల మీద నిలవకుండా డ్రైన్లలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా ప్రధాన డ్రైన్లలో పూడికతీత పనులను వేగవంతం చేశామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. నగరంలోని బాలాజీ నగర్, పాత గుంటూరు తదితర ప్రాంతాల్లో పూడికతీత పనులను ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలకు డ్రైన్లలో నీరు సక్రమంగా పారుదల ఉండేలా పూడికతీత చేపట్టామని, డ్రైన్ల మీద ఆక్రమణదారులకు ఇప్పటికే స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సమాచారం ఇచ్చామన్నారు. త్వరలో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఆక్రమణలను తొలగిస్తామన్నారు. డ్రైన్లలో తీసిన పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని, పనులకు ముందు, తర్వాత ఫొటోలతో పూడికతీత వివరాలు ఇవ్వాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అంతర్గత డ్రైన్లు మేజర్ డ్రైన్లలో కలిసే చోట తప్పనిసరిగా మెష్‌లు ఏర్పాటు చేస్తున్నామని, వీటి వలన ప్లాస్టిక్ వ్యర్థాలను అడ్డుకోవచ్చన్నారు. ఆయా ప్రాంతాల్లో నిలిచే వ్యర్థాలను ప్రజారోగ్య కార్మికులు ఎప్పటికప్పుడు తొలగించడం ద్వారా డ్రైన్ల ఓవర్ ఫ్లో తగ్గించుకోవచ్చన్నారు. వర్షాల వలన నీరు నిలిచే ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని జెట్టింగ్ యంత్రాల ద్వారా బెయిల్ అవుట్ చేయడానికి ఇంజినీరింగ్ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పర్యటనలో ఏఈ పి.వెంకటేశ్వరరావు, టీపీఎస్ లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌కు పటిష్ట భద్రత : కలెక్టర్ లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లా ఈవీఎం గోడౌన్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు, అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా విజయవాడ రూరల్ గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్లను భద్ర పరిచే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను గురువారం కలెక్టర్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరుస్తున్న డిస్ట్రిక్ట్ ఎలక్షన్ గోడౌన్‌ను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతుందన్నారు. గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. ఈ తనిఖీ ప్రక్రియలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వై రామయ్య(టీడీపీ), తరుణ్ కాకాని (బీజేపి) కె. పరమేశ్వరరావు (ఏఏపి) కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సలీమ్ ఉన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి మృతి

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కొవ్వలి రామశేషు (75) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మరణించారు. విస్సన్నపేటకు చెందిన ఆయన విస్సన్నపేట, చాట్రాయి, రెడ్డిగూడెం తదితర పలు మండలాల్లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేయటంతోపాటు, తెలుగు భాష, సాహిత్యాభివృద్ధికి చేపట్టిన పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. రామశేషు మరణ సమాచారం తెలుసుకున్న పలువురు ఉపాధ్యాయసంఘాల నేతలు, స్థానిక ప్రముఖులు ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మహిళపై అసభ్య ప్రవర్తన

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో ఒక టీ దుకాణం నడుపుకుని జీవనం సాగించే వితంతు మహిళపై బీజేపీ నేత అసభ్యంగా ప్రవర్తించిన సంఘటన విస్సన్నపేటలో వెలుగుచూసింది. బాధితురాలి కథనం ప్రకారం... మహిళ తన భర్త మరణ ధృవీకరణ కోసం అధికారులకు అర్జీ పెట్టుకున్నారు. ఈ ధృవీకరణ మంజూరు కావాల్సి ఉండగా, బీజేపీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అబ్బినేని బాబు తన వద్దకు వచ్చి త్వరితగతిన పని జరిగేలా అధికారులకు సిఫార్సు చేస్తానని పేర్కొన్నారు. సిఫార్సు అక్కర్లేదని బాధితురాలు చెబుతున్నా వినకుండా తనతో గడపాలని, తన కోసం ఏమీ చేయకుండా పని ఎలా జరుగుతుందో చూస్తానని బెదిరిస్తూ అసభ్యంగా వ్యవహరించినట్లు ఆమె వాపోయారు. ఈ మేరకు తనకు జరిగిన అన్యాయంపై విస్సన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

విశాలాంధ్ర - గుడివాడ : గుర్తు తెలియాని వాహనం ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. నందివాడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందివాడ మండలం టెలిఫోన్ నగరలోని ఆర్డీవో ట్రాక్స్ సమీపంలో 60 సంవత్సరాల వయసు పైబడిన వ్యక్తి తెల్లని పంచ తెల్ల షర్టు ధరించి లారీ ఢీకొనడంతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి వివారం తెలిసిన వారు ఈ క్రింది నెంబర్లకు తెలియపరచగలరు, 9440796429 - 08674 238233కు తెలియజేయాలన్నారు.

టీటీడీకి 10టన్నుల కూరగాయలు

విశాలాంధ్ర-విజయవాడ: తిరుమల తిరుపతి దేవస్థానానికి 10టన్నుల కూరగాయలను మండవ కుటుంబరావు మిత్రమండలి సభ్యులు పంపించారు. గురువారం కుటుంబరావు ద్వితీయ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఎ కన్వెన్షన్ సెంటర్ నుంచి కూరగాయలతో ఉన్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మరడ నాగేంద్ర మాట్లాడుతూ సామాన్య భక్తులు పాలుపంచుకునేలా ఒక మంచి బృహత్కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన మండవ కుటుంబరావు ఆశయాల కొనసాగింపే లక్ష్యంగా మిత్రమండలి పనిచేస్తుందని అన్నారు. మిత్ర మండలి సభ్యులు మండవ శశి మాట్లాడుతూ రెండు దశాబ్దాల క్రితం మండవ కుటుంబరావు ప్రారంభించిన ఈ దైవకార్యానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరూ భగవంతుని ఆశీస్సులు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేందుకు ఎంతోమంది దాతలు తనతో కలిసి రావడం భగవదనుగ్రహమేనన్నారు. తొలుత మండవ కుటుంబరావు చిత్రపటానికి పూలమాలలు వేసి సభ్యులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మిత్రమండలి సభ్యులు మేదరమెట్ల శ్రీనివాస్, గుమ్మడి సురేష్, అరవపల్లి ఆదిత్య, శేష సాయి వర్మ, పైడిపాటి త్రినాథ్,మాజీ కార్పొరేటర్ గోగినేని సుజాత తదితరులతో సహాపలువురు ధార్మిక, ఆధ్యాత్మికవాదులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర 2047కు అనుగుణంగా అద్దె నివాస ప్రాంతాలు ఉండాలి : ఆర్డీవో కే బాలకృష్ణ

విశాలాంధ్ర-నందిగామ : స్వర్ణాంధ్ర 2047కు అనుకూలంగా హోటళ్లు, లాడ్జిలు, స్టే హోమ్ మరియు ధర్మసత్రాల నిర్వహణ ఉండాలని నందిగామ ఆర్డీవో కే బాలకృష్ణ అన్నారు. గురువారం సబ్ డివిజన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీలు, స్టే హోమ్‌ల నిర్వాహకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2047కు అనుకూలంగా సబ్ డివిజన్ పరిధిలో ఉండే హోటల్స్, లాడ్జిలు, స్టే హోమ్స్ ఉండాలని ఆతిథ్యరంగం కూడా కీలకంగా ప్రభుత్వ ఆదేశాల మేర ఉన్నందున నిర్వహణలో ఎటువంటి నిబంధనలు పాటించాలి అనేదానిపై వారికి వివరించారు. మంచి ఆహారంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం వారికి కల్పించే విధంగా చూసుకోవాలని అలాగే పారిశుద్ధ్య కార్యక్రమం చేసుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గించాలని, తాగునీరు అందించే విధానంలో కూడా నియమాలు పాటించాలని సూచించారు. ఈ బాధ్యతను ఆయా ప్రాంతాల తహసిల్దార్లు మండల డెవలప్‌మెంట్ అధికారులు చూసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని సూచించారు ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నందిగామ జగ్గయ్యపేట నియోజకవర్గాల ఎండివోలు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మద్యం మత్తులో యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం కృష్ణలంకకు చెందిన వినయ్ తేజ(25) కొన్ని రోజులుగా ఖాళీగానే ఇంటి వద్ద ఉంటున్నాడు. తండ్రి కొన్నేళ్ల క్రితం మరణించాడు. తల్లి శివనాగమల్లేశ్వరికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సపొందుతుంది. వినయ్ తేజ ఇంట్లో ఎవరు లేని సమయంలో మద్యం మత్తులో ఇనుప రాడ్‌కు చీరతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు చూసి అతని మేనమావ, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఉరికి వెలాడుతున్న వినయ్ తేజకు కిందకు దింపారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వర్షితకు సీపీ అభినందనలు

విశాలాంధ్ర - విజయవాడ (క్రైమ్): ఏప్రిల్ 24 నుంచి 28 వరకు బోపాల్ లోని లోయర్ లేక్ వేదికగా జరిగిన 35వ జాతీయ కెనోయ్ స్ప్రింట్ చాంపియన్ షిప్ లో కంస్య పతకం సాధించిన అథ్లెటిక్ గొలుగూరి వర్షితను విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు అభినందించారు. పటమట ఎన్ ఎస్ ఎం పబ్లిక్ స్కూల్ లో ఎనిమిదవ తరగతి చదువుతున్నట్లు, కెనోయ్ ఈవెంట్ లో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ నుండి వర్షిత ఒక్కర్తే ఎంపిక అయినట్లు, బోపాల్ నందు జరిగిన 35వ జాతీయ కెనోయ్ స్ప్రింట్ చాంపియన్ షిప్ లో సబ్ జూనియర్ కె4 500మీ. ల విభాగంలో ఒడిశా జట్టుకు ప్రాతినిధ్య వహించి తృతీయ స్థానం సాధించినట్లు వివరించగా, వర్షిత చదువుల్లో, అథ్లెటిగ్గా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఆకాంక్షించారు.

అనాధ మృతదేహానికి ఆర్కే అంత్యక్రియలు

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లో వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో పోలీసువా రికి సమాచారం తెలిపి గుడివాడ పట్టణ ఆర్కే వారియర్స్ అంత క్రియలు చేసి మానవత్వాన్ని చాటిన గురువారం ఈ సందర్భంగా గుడివాడ బిజెపి పట్టణ అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్.కె)మాట్లాడుతూ సమాజమే దేవాలయంగా భావిస్తూ మానవసేవయే మాధవసేవ అనే నినాదంతో ఆకలితో ఉన్న అనార్థులకు ఆకలి తీర్చడమే కాకుండా అనాధలకు అంత్యక్రియలు కూడా చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌రోడ్లో కొంతకాలంగా భిక్షాటన చేసుకుంటూ జీవిస్తున్న గుర్తు తెలియని వృద్ధుడు అనారోగ్యంతో చనిపోవడంతో అక్కడ స్థానికులు ఆర్కే వారియర్స్‌కి సమాచారం అందజేయగా పోలీసువారికి సమాచారం అందజేసి అంతక్రియలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ, అత్తులూరి రవికిరణ్, గాదే చరణ్, ఆర్కే వారియర్స్ పాల్గొన్నారు.

పలు రంగాల ప్రముఖులకు సన్మాన సభ

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై పలు రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న పదిమంది ప్రముఖులకు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా సత్కారం జరిగింది. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించారు. మీరా కుమార్, టివి శేషగిరిరావు, కోట వెంకటేశ్వరరెడ్డి, ముప్పి శ్రీనివాస్, కెవి బ్రహ్మానందం, నండూరి రామానుజాచార్యులు, దూరదర్శన్ మేకప్ మాన్ రాయరాజు, ఎస్.వి. కనకారావు, కుంచం మోహనరావు, రుత్తల శ్రీలక్ష్మీదేవి లకు సత్కారం జరిగింది. అతిథులుగా ఎం కృష్ణమూర్తి నాయుడు (ఐపిఎస్), గోళ్ళ నారాయణరావు, శింగంశెట్టి చంద్రశేఖర్, బివి వీరభద్రరావు, దేవిడ్ రాజు, కమ్ముల శేషుకుమార్, డాక్టర్ రమేష్, ప్రసూన రామన్, రచయిత ప్రభాకర్ లు పాల్గొని ఎన్టీఆర్ పేరిట పురస్కారాలను స్వీకరించిన ప్రముఖులను అభినందిస్తూ తెలుగు జాతి గర్వించదగిన నటుడు, నాయకుడు ఎన్టిఆర్ అని ప్రసంగించారు. అదే వేదికపై స్వాతి, రజని, దేవిడ్ రాజు, అయ్యప్పన్, శేషగిరిరావు, మోహనకృష్ణ, బ్రహ్మం, రంగరాజు, దుర్గాప్రసాద్ లు ఎన్టీఆర్ నటించిన మన దేశం నుండి నా దేశం వరకు గల చిత్రాలలోని పాటలను రస రమ్యంగా పాడి వినిపించారు.

కొండ ప్రాంతంలో శిశువు మృతదేహం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గుర్తుతెలియని మగ శిశువు మృతదేహం లభ్యమైంది. ఈ ఘటన గురువారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళితే ..విజయవాడ వన్‌టౌన్ బ్రహ్మణ వీధి కొండ ప్రాంతంలో సుమారు 100 మెట్లు ఎక్కిన తరువాత స్థానికులకు మగ శిశువు మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శిశువు మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

బడుగు, బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా

పెద్దు వాసుదేవరావు

విశాలాంధ్ర-గన్నవరం : బడుగు బలహీన వర్గాలకు అండాగా సీపీఐ ఉందని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు అన్నారు. పురుషోత్తపట్నంలో సీపీఐ గ్రామ శాఖ మహాసభ కాటరు అబ్రహం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ పేద ప్రజల తరుపున అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన చరిత్ర సీపీఐకి ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా పేదల పక్షాన పోరాడుతున్న ఎర్ర జెండా అన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు, పెన్షన్ వితంతులకు వికలాంగుల పెన్షన్ కోసం పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. బీజేపీ కేంద్రంలో మత కాల్లోలాలు సృష్టిస్తుందని అన్నారు. కాశ్మీర్లో పర్యాటకు లకు రక్షణ కల్పించలేని కేంద్ర ప్రభుత్వం అని విమర్శించారు. గన్నవరం నియోజ కవర్గ మహాసభ జయప్రదం చేయాలని కోరారు. పూరషోటపట్నం గ్రామ శాఖ కార్యదర్శిగా జాడా సుబ్బారావు, కార్య దర్శి, సహాయ కార్యదర్శిగా కాటరు గురవయ్య, గ్రామ మహాసభ ఎన్నికుంది. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు కాట్రగడ్డ రామచంద్ర జోషి, కటావరపు విజయ రావు, చాగంటిపాటి వెంకటేశ్వర్లు, కాటరు అబ్రహం, కాగితల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ఒకేచోట విద్య, ఉద్యోగం, అధికారం

విశాలాంధ్ర-విస్సన్నపేట : విస్సన్నపేటకు చెందిన ఒక మహిళ ఒక పాఠశాలలో విద్యనభ్యసించి, అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా, తాజాగా ఇదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించారు. స్థాని కంగా ఒక చిరువ్యాపారి కుమార్తెగా జన్మించిన రంగా శోభా రాణి విస్సన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిం చారు. 1987-88 విద్యాసంవత్సరంలో ఇక్కడ పదవ తరగతి పూర్తి చేసిన ఆమె 2001వ సంవత్సరంలో ఇదే బడికి ఉపాధ్యాయురాలిగా వచ్చారు. ఇక్కడ పదేళ్ళు ఉపాధ్యాయురాలిగా చేసి, బదిలీ అయిన ఆమెకు తరువాత తిరిగి తాజాగా ఇదే పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగిం చారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు స్థానికులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

మొవ్వలో నేడు రైతులకు వికసిత్.కృషి సంకల్ప్.అబియాన్.

విశాలాంధ్ర-కూచిపూడి : మండల కేంద్రమైన మొవ్వ శ్రీ మండవ జానకి రామయ్య సులోచన క్షేత్రయ్య కళ్యాణ మండపంలో శుక్రవారంఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకువికసిత్ కృషిసంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మొవ్వ మండల వ్యవసాయ అధికారి కంచర్ల శివప్రసాద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : కలెక్టర్ బాలాజీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయాన్నే యోగ చేయడం ద్వారా మనస్సు, శరీరం ఏకమై ఆరోగ్య సమస్యలు తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుందని, తాను యోగ చేయడం ద్వారా ఎంత వత్తిడి ఉన్నా సాఫీగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నానని కలెక్టర్ డి.కే.బాలాజీ అన్నారు. నగరంలోని గాంధీనగర్ వాకర్స్ అసోసియేషన్ హాల్లో ఏపి యోగసభ ఆధ్వర్యంలో యోగ గురువు చింతయ్య నేతృత్వంలో గురువారం తెల్లవారుఝామున ఏర్పాటు చేసిన యోగ శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ పాల్గొని సూర్యనమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామాలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు ప్రతి ఒక్కరూ తమ పేర్లను యోగా యాప్లో నమోదు చేయించుకోవాలన్నారు. గురువారం ఉదయం మచిలీపట్నం స్విమ్మింగ్ పూల్ ప్రాంగణంలో కృష్ణాజిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు చిన్నారులకు యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఏపి యోగసభ ఆధ్వర్యంలో యోగా గురువు శీలం రమేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్డీఓ ఝాన్సీలక్ష్మీ మాట్లాడుతూ నిత్యం యోగా చేసి ఆరోగ్యకర సమాజాన్ని నెలకొల్పుదామని పేర్కొన్నారు.

పాలడుగు శివకు తెలంగాణ ప్రభుత్వ గద్దర్ అవార్డు

విశాలాంధ్ర,ఉయ్యూరు : ముదునూరుకు చెందిన పాలడుగు శివకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తమ కథారచయితగా గద్దర్ అవార్డు ప్రకటించింది. మ్యూజిక్ షాప్ మూర్తి సినిమాకు కథరచయిత అయిన పాలడుగు శివకు 2024వ సంవత్సరానికి ఉత్తమ కథా రచయితగా ఎంపికైనట్టు తెలంగాణ ప్రభుత్వం గురువారం ప్రకించింది. ముదునూరు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పాలడుగు సత్యనారాయణ కుమారుడు పాలడుగు శివ విదేశాల్లో చదువుకుని, వ్యాపారం చేసి తిరిగి వచ్చి తెలుగు సినిమాపై ఉన్న అభిమానం, ప్రేమతో సినీరంగంలో అడుగిడి కథారచయిత, నిర్మాతగా నిలవగా తొలిచిత్రానికి ఉత్తమ కథారచయితగా తెలంగాణ ప్రభుత్వం అవార్డు ప్రకటించడంపై మాజీ సెన్సార్ బోర్డు సభ్యుడు, నిర్మాత వల్లభనేని వెంకటేశ్వరరావుతో పాటు పలువురు మదునూరు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. మొదటి సారిగా కథరాసి, డైరెక్షన్ చేసి తొలిసారిగా నిర్మించిన సినిమాకు అవార్డు రావడం ఆయన ప్రతిభా పాటవాలకు నిదర్శనంగా పలువురు పేర్కొన్నారు. శివకు ఉత్త కథారచయి తగా తొలసారి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక గద్దర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల సత్యనారాయణ, దాసేరవి, తదితరులు అభినందనలు తెలిపారు.

2న ధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-గంపలగూడెం : జూన్ 2వ తేదీన మండల కార్యాలయం వద్ద చేసే ధర్నా విజయవంతం చేయాలని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్మీరా తెలిపారు. ఈ సందర్భంగా తోటమార్లోని గాయత్రి స్కూల్ వద్ద గోడపత్రిక ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు, ఇళ్ల స్థలాలు వెంటనే అందజేయాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, సూపర్ సిక్స్ హామీలు వెంటనే అమలు చేయాలని, దీనిపై జూన్ 2న నిర్వహించే ధర్నా విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి గొర్రాజు రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు కుమ్మరి కుంట్ల. రామారావు, సీపీఐ తోటమూల గ్రామ కార్యదర్శి షేక్. కరీముల్లా, ఎడ్లపల్లి కృష్ణ, కొంగల కుటుంబరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల మూడు నెలలు పొడిగింపు

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు గురువారం జారీ చేసింది. జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల కాలపరిమితిని ఆగస్టు 31 వరకు పొడిగించిన నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లాలో అక్రెడిటేషన్ పొందిన జర్నలిస్టులు వారి కార్డులపై కాలపరిమితి పొడిగింపు స్టిక్కర్ను పొంది అనంతరం బస్సు పాస్లను తీసుకోవాలని తెలిపింది. ఈ నెల 30వ తేదీ నుంచి కార్యాలయ పనివేళల్లో అక్రెడిటేషన్ స్టిక్కర్ పొందాల్సిందిగా కోరింది.

31న పించన్ల పంపిణీ

విశాలాంధ్ర-ఉయ్యూరు : మండల పరిధి గ్రామాల్లో ఈనెల 31న ఎన్టీఆర్ భరోసా పించన్లు 5,291 మందికి సచివాలయ సిబ్బంది అందచేయనున్నట్టు ఎంపీడీవో జీఎస్వీ శేషగిరిరావు తెలిపారు. జూన్ 1న ఆదివారం సందర్భంగా ఒకరోజు ముందుగా ఉదయం 7 గంటలకే ఇంటివద్దనే పింఛన్లు పంపిణీచేసారని తెలిపారు. 1-12-2023 నుండి 31-10-2024 మధ్య కాలంలో ఏ పింఛనైనా తీసుకుంటూ మరణించిన మగవాళ్ల జీవిత భాగస్వాములు (భార్యలు)కు వితంతు పింఛన్గా రూ.4వేలు 60మందికి జూన్ 12న పంపిణీచేయనున్నట్టు తెలిపారు.

నేడు ఎండిఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పెడన : కృష్ణా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 30వ తేదీన ఉదయం 9:30 గంటలకు పెడన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పెడన తహసీల్దార్ కూనపరెడ్డి. అనిల్ కుమార్ పేర్కొన్నారు.

కూచిపూడి హెచ్.ఎంగా భువనేశ్వరి

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణాజిల్లా విద్యాశాఖలో గురువారం జరిగిన ప్రధానోపాధ్యాయుల బదిలీలలో భాగంగా కూచిపూడి శ్రీసిద్దేంద్ర ఓరియంటల్ జెడ్పీ స్కూల్ హెచ్.ఎంగా అమిరెడ్డి అనుపల్లవి భువనేశ్వరి బదిలీపై విచ్చేశారు. ఆమె ఘంటసాల మండలంశ్రీకాకుళం జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి బదిలీపై కూచిపూడి విచ్చేశారు. అలాగే నిడుమోలు జెడ్పీ ప్లస్ హెచ్.ఎంగా మల్లవోలుహైస్కూల్ నుంచి కాసాని అరుణ బదిలీపై విచ్చేశారు. కోసూరు హెచ్.ఎంగా కె. సమాధానరావు బందరు మండలం పోలాటితిప్ప నుంచి బదిలీపై రాగా ఈ హై స్కూలు హెచ్.ఎం బి నాగమణి మచిలీపట్నం మండలంతవిసిపూడి హైస్కూల్ కి బదిలీ అయ్యారు. కాగా పెడసనగల్లు, మొవ్వ జిల్లా పరిషత్ హై స్కూల్స్ ప్రధానోపాధ్యాయుల వివరాలు తెలియాల్సి ఉంది.

సీనియర్ రెసిడెంట్స్ నియామకం

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వ దంత వైద్యశాల విజయవాడ నందు పలు విభాగములలో ఖాళీగా ఉన్న సీనియర్ రెసిడెంట్స్ నియామకాలు జరుగుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వచ్చే జూన్ 6వ తేదీ ఉదయం 10.00 నుండి సాయంత్రం 4.00 గంటల వరకు కళాశాల నందు జరిగే ఇంటర్వ్యూకు హాజరుకావాలని కోరారు. ఆసక్తి గల అభ్యర్థులు హాజరు కావాలని కోరారు. వివరములకు కళాశాల వెబ్సైట్ను చూడవచ్చని తెలిపారు.

నూతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ: రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నూతన సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచించారు. వేకనూరులో గురువారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కలిగించేందుకు ఏర్పాటు చేసిన ఈ సదస్సులు ప్రయోజనకరం అన్నారు. 50 శాతం సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తోందన్నారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివన్నారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మనోహర్, ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుధారాణి, ఎంపీడీవో మరియాదేవి, గ్రామ సర్పంచ్ తుంగల శ్రీలక్ష్మి, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే సందర్శించారు.

ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర చందర్లపాడు:- పున్నవల్లిలో ఆసరా ఫౌండేషన్, విజయవాడ "లత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్" సంయుక్తంగా ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించారు. గుండె పరీక్షలు, ఆయాసం, కొలస్ట్రాల్,బీపి,షుగర్ వంటి వాటితో బాధపడుతున్న వారికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. పున్నవల్లి, వెలది కొత్తపాలెం,కొడవటికల్లు గ్రామాల నుంచి మొత్తం 65 మందికి వైద్య పరీక్షలు అందించినట్లు ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు వాసిరెడ్డి వంశీ తెలిపారు. లత హాస్పిటల్ నుంచి సీనియర్ గుండె వైద్యులు తబీష్ సయ్యద్ మరియు వారి వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఈ శిబిరం నిర్వహించారు.

మహానాడు ముగింపుకు హాజరైన నాయకులు

విశాలాంధ్ర-కూచిపూడి : మహానాడు గురువారం బహి రంగ సభకు మొవ్వమండలం నుంచి 60 మంది వరకు నేతలు హాజరయ్యారు. గ్రామ పార్టీ అధ్యక్షులు వెంపటి గోపాలకృష్ణ (కూచిపూడి) భోగాదినాగేశ్వరరావు (చినముత్తేవి), ఈడే నాగేశ్వర రావు (మొవ్వ) లతోపాటు కూచిపూడి మూడవ వార్డు సభ్యుడు కాకర్ల శ్రీనివాసరావులు హాజరైనారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : అభివృద్ధి, ప్రజల శ్రేయసుకు సమ ప్రాధాన్యత ఇస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ముందుకు సాగుతున్నారని టిడిపి పట్టణా, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళిలు అన్నారు. గురువారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజా వేదిక లో నిర్వహించిన రూరల్ మండలం చిన ఎరుకపాడు గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి మంజూరైన రూ.80వేల సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి పత్రాలను బాధిత కుటుంబ సభ్యురాలు పామర్తి నాగజ్యోతికు అందజేశారు.

178వ రోజుకు చేరిన దీక్షలు

విశాలాంధ్ర – తాడేపల్లి : తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 178వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు బి.సూర్యప్రకాష్, పి.అంకయ్య, కె.స్టీవెన్ ప్రారంభించారు. ఈ దీక్షల్లో ఎం.పిచ్చయ్య, కె.అగ్గయ్య, ఎం.గురవయ్య, డి.నాగేశ్వరరావు, ఎం.సుబ్బారావు కూర్చున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు దుర్గారావు మాట్లాడుతూ ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ అక్రమ లాకౌట్ శుక్రవారం నాటికి 32 ఏళ్లు పూర్తయిందని ఆందోళనతో పాటు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాలంలో 150మంది కార్మికులు అర్ధాకలితో ప్రాణాలు కోల్పోయారని, యాజమాన్యం, పాలకులు చేసిన హత్యలగానే భావించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం వెలగబెట్టిన అనేక పాలక పార్టీలు అధికారం చాలాయించిన, ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ సమస్య పరిష్కారానికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల ఎజెండా కార్పొరేట్, బడా పెట్టుబడి దారుల పక్షాన నిలబడటమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. నేడు జరిగే నిరసన కార్యక్రమాల్లో(బ్లాక్ డే) కార్మికులు, ఇతర కార్మిక సంఘాల పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఉచిత మోడల్ లాసెట్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర – గుంటూరు వైద్యం : ఏపీ బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 9వ సారి నిర్వహించనున్న ఉచిత మోడల్ లాసెట్ పోస్టర్‌ను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఎండీ బర్కత్ అలి గురువారం నగరంపాలెంలోని అయన కార్యాలయంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పల్లపు కృష్ణ, బి.కోటేశ్వరరావు, గుంటూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి జి.శేషగిరిరావు తో ఆవిష్కరించారు. బర్కత్ ఆలీ మాట్లాడుతూ లా సెట్ రాయబోవు అభ్యర్థులకు ఈ ఉచిత మోడల్ లా సెట్ ఎంతో ఉపయోగకరమన్నారు. శేషగిరిరావు మాట్లాడుతూ ఈ పరీక్ష జూన్ 1న ఆదివారం గుంటూరులో శ్యామల నగర్ 1వ లైనులో ఉన్న మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉదయం 10 గంటలకు జరుగునని, వివరాలకు 8297483785 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు కొండవీటి శ్రీనివాసరావు, కె.వీరభాస్కర్, న్యాయవాదులు కె.నారాయణ చిన్న, జి.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జూన్ 4న మెగా యోగా: కమిషనర్

విశాలాంధ్ర – గుంటూరు కలెక్టరేట్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం(జూన్ 21) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జూన్ 4వ తేదీ ఉదయం స్థానిక ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం ఎదురు రోడ్(యోగా రోడ్)లో నగర ప్రజలు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్‌తో కలిసి మెగా యోగా కార్యక్రమం చేపట్టనున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర 2025లో గుంటూరు నగర ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొనేలా వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా అవగాహన కల్పించడానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆసక్తి కల్గిన ప్రజలు వార్డు సచివాలయ కార్యదర్శుల ద్వారా లేదా యోగాంధ్ర వెబ్ సైట్ ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని చెప్పారు.

టిడ్కో గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు

– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

విశాలాంధ్ర – గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహ సముదాయాల వద్ద మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక అడవితక్కెళ్లపాడులోని టిడ్కో గృహ సముదాయాలను జీఎంసీ, టిడ్కో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడులోని టిడ్కో ఇళ్లల్లో సుమారు 13 వందల కుటుంబాలు నివాసం ఉంటున్నారని, సదరు ప్రాంతంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తక్షణం తాగునీటి సమస్య తీరేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఈని ఆదేశించారు. అలాగే పారిశుధ్య సమస్యలపై కూడా ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని, సదరు ప్రాంతంలో ప్రత్యేకంగా డ్రైవ్ చేపట్టి శుభ్రం చేయాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. పెన్షన్ల పంపిణీని ప్రజలకు వారి ఇంటి వద్దకు వచ్చి అందించాలని సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో కచ్చా డ్రైన్లు, జీఎస్బీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. టిడ్కో గృహసముదాయాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు టిడ్కో ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, టిడ్కో ఎస్ఈ ఉమామహేశ్వరశాస్త్రి, సీఎంఓహెచ్ డాక్టర్ అమృతం, కార్పొరేటర్ బి.స్మిత పద్మజ, జీఎంసీ డీఈఈలు శ్రీనివాస్, హనీఫ్, టిడ్కో డీఈఈ సేతుబాబు, ఎస్ఎస్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై శిక్షణ

విశాలాంధ్ర – మంగళగిరి : మంగళగిరి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఢిల్లీ ఫౌండేషన్ ఫర్ ఎంఎస్ఎంఈ క్లస్టర్, సింగపూర్ ఏషియా ఫౌండేషన్, రామచంద్రపురం త్రిపాఠి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సైబర్ సెక్యూరిటీ శిక్షణ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ డి.వినోద్ కుమార్, జిల్లా స్వర్ణకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ వినోద్ కుమార్ మాట్లాడారు. సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై విపరీతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు. ఇంటి దగ్గర నుంచి డబ్బులు సంపాదించవచ్చు, ఆన్‌లైన్ ట్రేడింగ్ చేయమని వచ్చే లింకులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లింకుల నుంచి సాధ్యమైనంత వరకు తప్పించుకోవాలన్నారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపల్లి మాట్లాడుతూ సైబర్ మోసాలకు ఎక్కువగా గురయ్యేది స్వర్ణకారులేనన్నారు. స్వర్ణకారులకు అవగాహన కల్పించి, శిక్షణ ఇచ్చేందుకు ముందుకొచ్చిన సంస్థల నిర్వాహకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ పి.శ్రీని బాబు, జిల్లా ట్రైనర్ కె.రమేష్ బాబు, త్రిపాఠి సొసైటీ కార్యదర్శి కొప్పుశెట్టి త్రిపాఠి, కోశాధికారి పారేపల్లి నారాయణ రాహుల్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు జంజనం వరప్రసాద్, నగేష్, నారాయణ, ఆళ్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్ షాప్‌లో శిక్షణ పొందుతున్న వారికి జిల్లా పోలీస్ శాఖ రూపొందించిన సైబర్ నేరాలపై తెలియని ఏపీకే ఫైళ్లను ఎప్పుడు ఇన్‌స్టాల్ చేయవద్దు అనే నినాదంతో కూడిన సైబర్ సెక్యూరిటీ, 1930 టోల్ ఫ్రీ నెంబర్‌తో కూడిన అవగాహన ప్లకార్డులను పంపిణీ చేశారు.

తప్పిపోయిన చిన్నారి

– గంట వ్యవధిలోనే తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సీఐ

విశాలాంధ్ర – మంగళగిరి : తప్పి పోయిన ఓ చిన్నారిని కేవ లం గంట వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగిం చారు. మంగళగిరి పట్టణ సీఐ డి.వినోద్ కుమార్. అజయ్ నగర్‌కు చెందిన యర్రానుగులు తేజస్వి ఇం టి నుంచి తప్పిపోయి బస్టాండ్ వద్ద ఏడుస్తూ దర్శన మిచ్చింది. అదే సమయంలో అటుగా వెళుతున్న మం గళగిరి సీఐ వినోద్ కుమార్ చిన్నారి వద్దకు వెళ్లి వివ రాలు అడిగారు. చిన్నారిని ఎత్తుకొని అజయ్ నగర్‌లో ని నివాసానికి వెళ్లి తేజస్విని తండ్రి విజయ్‌కు అప్ప గించారు. చిన్నారి ఇంటి నుంచి బయటకు వచ్చిన కేవలం గంట వ్యవధిలోనే సీఐ వినోద్ కుమార్ తల్లి దండ్రుల చెంతకు చేర్చారు. ఈ సందర్భంగా వారు సీఐకు ధన్యవాదాలు తెలియజేశారు.

పిడుగుపాటుకు పాడి గేదె మృతి

విశాలాంధ్ర– తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని ప్రాతూరులో గురువారం పిడుగు పాటుకు ఒక గేదె మృతి చెందింది. రోజులాగే కృష్ణా నది పాయల వద్ద మేతకు తోలుకెళ్లినట్లు రైతు మోటే పల్లి పృథ్వి తెలిపారు. మధ్యాహ్నం అకస్మాత్తుగా వచ్చిన ఉరుములు, మెరుపులకు పిడుగుపడి గేదె మృతి చెందిందని రైతు తెలిపారు. మృతి చెందిన పాడి గేదె రూ.లక్ష విలువ చేస్తుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై రెవెన్యూ అధికారు లకు సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. పశువైద్యాధికారులు వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు.

ఆర్టీసీ బస్సులలో కార్గో సర్వీస్ ప్రారంభం

విశాలాంధ్ర – తెనాలి : ఏపీఎస్ఆర్టీసీ కొత్తగా బస్సులలో కార్గో సర్వీస్‌ను ప్రవేశపెట్టినట్లు డిఎం రాజ శేఖర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్గో సర్వీస్ బస్సుల్లో కండక్టర్ ద్వారా కొరియర్, పార్సిల్ చేసుకునే అవకాశం జూన్1నుండి ప్రారంభంకానుందని చెప్పారు. ఆ సర్వీస్ కండక్టర్ పార్సిల్ బుక్ చేసినప్పుడు తీసుకొను సెండర్, రిసీవర్ ఫోన్ నంబర్ల ద్వారా వారికి మెసేజ్ కూడా వెళ్తును. వెంటనే రిసీవర్ సర్వీస్ మెసేజ్ చూసుకొని మధ్యలో కూడా మెసేజ్ ఆధారంగా పార్సిల్ తీసుకొనవచ్చునని తెలిపారు. వేరే ఇతర బయట పార్సిల్ బుక్ చేయాలంటే ఎక్కువ ఖర్చు, టైం ఎక్కువ తీసుకొంటుందని అదే ఏపిఎస్ఆర్టిసి బస్సుల సర్వీస్ ద్వారా చాలా త్వరగా మీ పార్సిల్స్‌ను పంపించుటకు అవకాశం ఉందన్నారు. కొరి యర్, పార్సిల్ విధానమును ప్రజలందరూ సద్వి నియోగం చేసుకొని తక్కువఖర్చు, తక్కువ సమ యంలో మీపార్సిల్స్‌ను పంపించుకోవాలని కోరారు.

నేరాల నియంత్రణకే కార్డెన్ సెర్చ్‌లు : ఏఎస్పీ

విశాలాంధ్ర – మంగళగిరి : శాంతి భద్రతల పరిరక్షణ చర్యలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలను, ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేము న్నామనే భరోసా కల్పిస్తున్నట్లు గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ రవికుమార్ స్పష్టంచేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని రత్నాల చెరువులో గురువారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ 120 మంది పోలీస్ సిబ్బంది సహకా రంతో రత్నాల చెరువులో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. సరైన పత్రాలు లేని 85 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. ప్రతిరోజు రాత్రి సమయంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు నిర్వహించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అనుమానిత వ్యక్తుల వేలిముద్రలను మొబైల్ ప్రింటర్ స్కానర్స్ ద్వారా సేకరించడం జరిగిందని ఆయన తెలిపారు. డ్రోన్ టెక్నాలజీని, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను అదుపు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో నార్త్ సబ్ డివి జన్ డీఎస్పీ మురళీకృష్ణ, మంగళగిరి పట్టణ సీఐ డి.వినోద్ కుమార్, రూరల్ సీఐ శ్రీనివాసరావు, తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు, మంగళగిరి రూరల్ ఎస్సై మహేష్, తాడేపల్లి ఎస్ఐలు ప్రతాప్, జె.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK ASMA (Old Name), W/o. SHAIK ABDUL SATTAR, Resident of D.No.1-135, Kandrika Village, Vemavaram Post, Phirangipuram Mandal, Guntur District - 522529, Andhra Pradesh. I have changed my name from SHAIK ASMA to SHAIK NAGOOR BEE. Hereafter my name is known as SHAIK NAGOOR BEE.

CHANGE OF NAME

I, NADIMPALLY SREEDHAR (Old Name), S/o. Sadhasivaiah, Resident of Flat No.302, Abhyudaya Heights, 11th Line, Syamala Nagar, Balakuteer School Road, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as NADIMPALLI SRIDHAR (New Name) S/o. Sadhasivaiah. Hereafter my name is known as NADIMPALLI SRIDHAR (New Name) S/o. Sadhasivaiah.

చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన జాస్తి వీరాంజనేయులు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా మహానాడులో 12వసారి వరసగా ఎన్నికైన సందర్భంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్, టీడీపీ నాయకులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మహానాడు వేదికపై చంద్రబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంత రం జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు టీడీపీ జాతీయ అధ్యక్షు లుగా వరుసగా ఎన్నికగావటం ఒక చరిత్ర అని, ఎన్టీ రామారావు తరువాత టీడీపీని బలోపేతం చేసే దిశగా చంద్రబాబు తన ముద్రను వేసి అనేక సంస్క రణలకు నాంది పలికారని ప్రశంసించారు. యువ నాయకులు, టీడీపీ జాతీ య ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా డిక్లేర్ చేయాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.

నాలుగు బొలెరో క్యాంపర్ వాహనాలు ప్రారంభం

విశాలాంధ్ర- గుంటూరు వైద్యం : గుంటూరు మంగళ గిరి రోడ్డులో ఉన్న పయనీర్ ఆటో వరల్డ్ షోరూంలో మొబైల్ పెట్రోలింగ్ కోసం ఉపయో గించే నాలుగు బొలెరో క్యాంపర్ వాహనాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుంటూరు రీజియన్-1 రీజనల్ మేనేజర్ ఎం.కిషోర్ కుమార్ గురువారం లాంఛనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ నాలుగు వాహనాల కొనుగోలు నిమిత్తం అరండల్‌పేట ఎస్ఎంఈ బ్రాంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నంది ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్‌కు రూ.40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. నంది ఇన్వెస్టిగేషన్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ మేనేజింగ్ పార్టనర్ కాళహస్తి సత్యన్నారాయణ మాట్లాడుతూ మొబైల్ పెట్రోలింగ్ సేవలు అందించేందుకు త్వరలో ఈ నాలుగు వాహనాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరండల్‌పేట ఎస్ఎంఈ బ్రాంచి ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ గిరిష్ కుమార్, పయనీర్ ఎండీ చుక్కపల్లి రమేష్, సేల్స్ జనరల్ మేనేజర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అశాస్త్రీయ మూస విద్యాధోరణలే

విద్యార్థుల ఆత్మహత్యలకు కారణం

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : మార్కులూ, ర్యాంకులూ తప్ప విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి పట్టించుకోని అశాస్త్రీయ మూస విద్యా ధోరణలే విద్యార్థుల ఆత్మహత్యలకు కారణ మని విద్యావేత్తలు, విశ్లేషకులు అభిప్రాయ పడ్డారు. అరండల్ పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో గురువారం 'భావితరాన్ని విపరీ తమైన ఒత్తిడికి గురి చేస్తున్న చదువులు' అన్న అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యావేత్త, విశ్రాంత ప్రిన్సిపల్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ గడిచిన రెండు మూడు నెలల్లోనే తెలుగు రాష్ట్రాల్లో పలువురు విద్యా ర్థులు బలవన్మరణాలకు పాల్పడ టం, మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో తాజాగా రెండు రోజుల్లో నలుగురు విద్యార్థులు, రాజస్థాన్‌లో కోటాలో ఈ ఏడాదిలో ఇంతవరకు 15 మంది విద్యార్థులు తమకు తామే మరణ శాస నాలు రాసుకోవడం తీవ్ర ఆం దోళనకు గురిచేసే విషయమన్నారు. భవిష్యత్తుకు భరోసా కల్పించా ల్సిన చదువులు భావితరాన్ని విపరీతమైన ఒత్తిడికి గురి చేస్తున్నాయని ఈ ఆత్మహత్యలే నిరూపిస్తున్నా యన్నారు. విశ్లేషకులు ఆర్.వి సింగరయ్య మాట్లా డుతూ ఈ పదేళ్ళలో ఒకలక్ష పదివేల మంది విద్యార్థులు ఆత్మ హత్య లు చేసుకున్నట్లు అధికార గణాంకాలే తెలియ జేస్తున్నాయని, హైస్కూల్ దశ నుండే విద్యార్థులు కుంగుబాటుకు గురవుతున్నార న్నారు. విద్యార్థులకు తమ అభిరుచులకు తగిన కోర్సులను ఎంచుకునే స్వేచ్ఛ ఉండాలని, విద్యా సంస్థల్లో మానసిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాలని, బోధనలో సృజనాత్మకతకు పెద్ద పీట వేయాలని, పిల్లల ప్రజ్ఞా పాటవాలను గుర్తిం చాలని అన్నారు. ఈచర్చా కార్యక్రమంలో విద్యావేత్త ఇ.చంద్రయ్య, సీనియర్ సిటిజన్స్ నాయకులు ఆర్.వెంకటరత్నంలు పాల్గొన్నారు.

బిఎఎస్ ఎఫ్ ఉత్పాదనలు వాలెక్సియో మిబెల్యా విడుదల

విశాలాంధ్ర - గుంటూరు : బిఎఎస్ ఎఫ్ ఇండియా తన ఆధునిక విశ్వ పంట రక్షణ పరిష్కారాల్లో రెండు రకాలు అయిన వాలెక్సీయో కీటకనాశినిని మిబెల్యా శిలీంధ్ర నాశినిని విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. భారతదేశంలో అత్యంత ముఖ్య ఆహార పంట అయిన వరి పంటకు ఇవి సేవలందిస్తాయన్నారు. ఈ రెండు వినూత్న పరిష్కా రాలను ప్రవేశపెట్ట డం భారతదేశపు జాతీయ ఆహార భద్రత ఎజెండాకు సహాయపడుతుందన్నారు. వరి పంటకు తీవ్ర నష్టం కలిగించే కీటకాలైన దోమ పోటును అదుపు చేయడం పొడ తెగులు లాంటి తెగుళ్ళను నియం త్రించ డం ద్వారా వరి రైతులు తమ పంట దిగుబడులను పెంచుకోవడానికి ఈ పరిష్కారాలు సహాయపడతాయని తెలిపారు. సైమన్‌బర్గ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బిఎఎస్ ఎఫ్. అగ్రికల్చరల్ సొల్యూషన్స్ ఆసియా-పసిఫిక్ మాట్లాడుతూ వరిపంట వ్యవస్థకు మాచీర్ఘ కాలిక నిబద్ధతకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. మేము దీనిని మొట్ట మొదటగా భారతదేశంలో ప్రారంభిస్తున్నందుకు చాలా ఉత్సాహంగా ఉన్నామన్నారు. వరి రైతులకు వాళ్ళ పొలాల్లో కీటకా లను అదుపు చేసేందుకు సహాయపడే కొత్త కెమిస్ట్రీ అవసరమనే విషయం మేము తెలుసుకున్నామన్నారు. క్రియాశీల పదార్థంలో మార్కెట్ ప్రమాణాలకు తెలిసిన క్రాస్ రెసిస్టెన్స్ లేదన్నారు. అధిక వేరు వ్యవస్థ , వెడల్పాటి జెండా ఆకులను చూపించాయని దీని వల్ల ఎక్కువ మొక్కలు రక్షించబడి రైతులకు అధిక దిగుబడులు అందిస్తాయని తెలిపారు.

ఒక రోజు ముందుగానే

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర - పొన్నూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉత్త ర్వులు మేరకు ఒక రోజు ముందుగానే ఎన్టీఆర్ భరో సా పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు గురువారం మీడి యాకు తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఈ నెల 31న లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పట్టణ పరిధిలో 5,714 మంది లబ్ధిదారులకు రూ.2.47 కోట్లు నగదు ఇవ్వ నున్నట్లు తెలిపారు. పురపాలక సంఘం పరిధిలోని లబ్ధిదారులు ఈ మార్పును గమనించవలసిందిగా కమిషనర్ తెలిపారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, తెనాలి వారి తరుపున బ్రాంచ్ మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని గుంటూరుజిల్లా, తెనాలిటౌను కాపురస్తులు 1)చెక్కా గోపి మరియు చెక్కా ఉమామహేశ్వరి గారలు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పెద్దసింగు వెంకటేశ్వరరావు గారి భార్య రాములమ్మ గారి వద్ద నుండి ది.14-04-2025న కొనుగోలు నిమిత్తం విక్రయ అగ్రిమెంటు కుదుర్చుకొని అట్టి ఆస్తిపై ఋణంకొరకు నాక్లయింటును సంప్రదించినారు. దిగువ షెడ్యూలు ఆస్తి పెద్దసింగు రాములమ్మ గారు ది.05-07-2006న విక్రయ దస్తావేజు నెం. 3662/2006 యస్.ఆర్.ఓ. తెనాలి ద్వారా కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని చెక్కా గోపి గారు కొనుగోలు నిమిత్తం విక్రయ ఖరారు పడియున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర క్లయిములు వగైరాలు వున్నయెడల నాకుగాని, నా క్లయింటుకు గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖిత పూర్వకంగా వ్రాతపూర్వకమైన ఆధారాలతో క్రింద చిరునామాలో సంప్రదించవలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు వగైరాలు నాక్లయింటు హక్కులను మరియు షెడ్యూలుఆస్తిని బైండుచేయజాలవు.

షెడ్యూలు: గుంటూరు డి॥, తెనాలి వెస్ట్ సబ్.డి॥, కటేవరం గ్రామ డి.నెం.344/1 య.1-17సెంట్లలో య.0-12సెంట్లు మరియు డి.నెం.344/2లో య.0-74సెంట్లు వెరశి రెండు నెంబర్లు ఏక ఖండంగా వున్న భూమిలో చ.గ.102-8లు నివేశనా స్థలము, అందలి నిర్మించిన ఆర్.సి.సి. గ్రౌండు మరియు ఫస్ట్‌ఫ్లోర్ డాబా, దగ్గరి డోర్.నెం.5-240(దస్తావేజు ప్రకారం), ప్రస్తుత డోర్.నెం. 5-474 (అస్తిపన్ను ప్రకారం) గల ఆస్తికి హద్దులు. తూర్పు: ఈపూరి సుబ్బారెడ్డి స్థలం, 66లిం.,దక్షిణం: 30లిం. వెడల్పు జాయింటు బజారు-32 1/2లిం., పడమర: అంగిరేకుల పోలు రాజు స్తలం, 64 1/2లిం., ఉత్తరం: కొమ్మినేని వెంకట సుబ్బారావు స్థలం, 32 1/2లిం.

కె. హరికృష్ణ, అడ్వకేట్,
డోర్.నెం. 22-7-15, కొత్తపేట, తెనాలి. సెల్: 9440751659

హంగర్ ఫ్రీ వరల్డ్ ఈవెంట్‌ను ప్రారంభించిన అరండల్‌పేట హౌస్ ఆఫీసర్ ఆరోగ్యరాజు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : బంగారు వజ్రాభరణాల వ్యాపార రంగంలో ప్రసిద్ధి చెందిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ లక్ష్మీపురం షోరూమ్‌లో ' హంగర్ ఫ్రీ వరల్డ్ ఈవెంట్'ను అరండల్ పేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఆరోగ్య రాజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్యరాజు మీడియాతో మాట్లాడుతూ సేవా రంగంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ చేస్తున్న విశేష కార్యక్రమాలను అభినందించారు. పేద ప్రజలకు ఆకలిని తీరుస్తూ.. విలువైన విద్యను అందించే విధంగా మలబార్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. అనంతరం స్టోర్ మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్ మాట్లాడుతూ ఏ వ్యాపార సంస్థ చేయని రీతిలో మూడు సంవత్సరాలలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ సంస్థ పేదల కోసం రూ. 310 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఈ సంవత్సరం రూ. 150 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. పేదలకు అందించే భోజనం ప్యాకెట్లను 60 వేల నుండి 70 వేలకు పెంచామన్నారు. మలబార్ సంస్థ ఎదుగుదలలో భాగమైన కస్టమర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, మలబార్ కస్టమర్ పెద్ది రమణారావు, జ్యువెలరీ సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాల వల్ల తలెత్తే సమస్యలకు కాల్ సెంటర్

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : రాబోవు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ సూచనల మేరకు నగరంలో ప్రజలు ఇబ్బందులుపడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని, ప్రజలు తమ ప్రాంతాల్లో వర్షాల వలన తలెత్తే సమస్యలు తెలపడానికి జీఎంసీ కాల్ సెంటర్(0863-2345103) 24 గంటలు పనిచేసేలా ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. వర్షం వలన ప్రజలకు ఏ సమస్య తలెత్తకుండా జీఎంసీ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించామన్నారు. ప్రజలు కూడా తమ ప్రాంతాల్లో ఏ సమస్యలు తక్షణం జీఎంసీ కాల్ సెంటర్ 0863-2345103 నంబర్‌కు కాల్ చేస్తే సత్వర చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ శాఖ అధికా రులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు. మెయిన్ డ్రైన్లలోకి చిన్న డ్రైన్లు కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్‌ల వద్ద వ్యర్థాలను ప్రజారోగ్య కార్మికుల ద్వారా ఎప్పటికప్పుడు తొలగించేలా పర్యవేక్షణ చేయాలని సీఎంఓహెచ్‌ను ఆదేశించారు.

చట్టాన్ని చేతుల్లో తీసుకున్న పోలీసులను శిక్షించాలి

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : ఇటీవల తెనాలిలో నిందితులుగా ఉన్న ముగ్గురు యువకులపై బహిరంగంగా ప్రజల ముందు వారి పాదాలపై విచక్షణ రహితంగా, దుర్మార్గంగా చట్టాన్ని తమ చేతుల్లో తీసుకుని శిక్షించిన పోలీసులందరిపై కఠిన చర్యలు తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గాలు పునరావృత్తం కాకుండా చూడాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం రామన్నపేటలో ఉన్న జనచైతన్య వేదిక హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాన్ విక్టర్, డోమా రాకేష్, షేక్.మహబూబ్ లాల్‌పై తెనాలిలోని ఐతానగర్‌లో ప్రజల సమక్షంలో పబ్లిక్‌గా కర్రలతో చావబాదడం అమానుషమన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ భావన పెరుగుతున్న సమయంలో ఇలాంటి చర్యలు చేపట్టడం ద్వారా పోలీసులపై నమ్మకం సన్నగిల్లుతుందని, ఏ కేసులోనైనా నిందితులకు శిక్ష విధించే అధికారం న్యాయస్థానాల పరిధిలో ఉండాలిగానీ పోలీసుల చేతుల్లో ఉండరాదని పేర్కొన్నారు. తెనాలి సంఘటనను రాజకీయ కోణంగా లేదా కుల కోణంగా కాకుండా మానవ హక్కుల ఉల్లంఘనగా పరిగణించి, జాతీయ మానవ హక్కుల సంఘం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సుమోటోగా పరిగణించి విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. విచక్షణా రహితంగా యువకులపై దాడి చేసి దుర్మార్గంగా కొట్టిన సీఐలు రాములు నాయక్, ఎస్.రమేష్ బాబులతో పాటు సంబంధిత పోలీసులపై విచారించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దారుణ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు నేటి వరకు స్పందించకపోవడం విచారకరమని, రాష్ట్ర హోం మంత్రి వెంటనే విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థలో పేద వర్గాల పట్ల చులకన భావన ఉందని, వారిపై నిరంతరం థర్డ్ డిగ్రీ వినియోగిస్తున్నారని, పోలీస్ స్టేషన్ల చుట్టూ ప్రతిరోజు పేద వర్గాలు చిన్న చిన్న సమస్యలతో తిరుగుతున్నారన్నారని చెప్పారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS VIJAYAWADA

ACP/Dispute. No. 168 of 2024

Between:
M/s. UBK Chits Pvt Ltd., D.No. 40-15/2-8/1A, Flat No. 1A, Durga Residency Nandamuri Raod, Labbipet Vijayawada, Rep by its Foreman/Manager
B. Sita Ram Chowdary **- Disputant**
And
Kantu Brahmaiah and others and othders **- OPPONENTS**
To
1. Sri Kantu Brahmaiah, Son of Venkaiah, Prop. K B Fashions, Flat No. 505, Satya Comforts Apartment, Mutyala Reddy Nagar Extension, Koritapadu, Guntur District.
2. Sri Kasavajjala Nagamuni Sivarama Deekshithulu, Son of K Ch Subbaiah, Senior Assistant, Assistant Director of Agricultural Bapatla, Bapatla District
Opponents No. 1 and 3

Please take notice that the above claim petition has filed for recovery of Chit amount and the Hon'ble Authority ordered notice to you and posted the case to **20-06-2025** for your appearance. So you are here by requested to appear before the Deputy Registrar of Chits at the office of District Registrar, D.No. 56-6-7A, Opposite to Priya Children Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada-520010 to answer the claim on **20-06-2025 at 11.00 A.M.** in person, failing which the matter will be decided in your absence.
(By order of the Hon'ble District Registrar)

A. Prasoon Kumar, Advocate,
Sri Ramachandra Nilayam, Opposite Street to Massid, Tadigadapa Donka Road, Yanamalakuduru Vijayawada-7
Date of Adjournment: 20-06-2025

పేదల పక్షవాది సీపీఐ

జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పల్నాడులో పేదల సమస్యల పై నిరంతరం పోరాటాలు చేసింది భారత కమ్యూనిస్టు పార్టీ అని పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. పట్టణంలోని ఎస్టియు భవన్‌లో సీపీఐ పిడుగురాళ్ల మండల మహాసభ నిర్వహించారు. పార్టీ నేత షేక్ హసన్ అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతూ, పేదలకు అండగా ఉంటూ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా నిర్విరామ కృషి చేస్తున్న పార్టీ సీపీఐ అని గుర్తు చేశారు. ఎన్నికల ముందు వాగ్దానం చేసిన సూపర్ సిక్స్ పథకాలను కూటమి ప్రభుత్వం త్వరగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సీపీఐ బడుగు జీవులు కోసం ఎన్నో పోరాటాలు చేసి విజయాలను సాధించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలో రైతుల వద్ద నుండి పొలాలు తీసుకొని సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మించలేదన్నారు. వెంటనే సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మించి స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు, అక్కినపల్లి బాలయ్య పాల్గొన్నారు.

యోగాంధ్ర రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయండి

కలెక్టర్ పి.అరుణ్ బాబు

విశాలాంధ్ర - నరసరావుపేట : జిల్లాలో యోగాంధ్ర యాప్ ద్వారా యోగా ఔత్సాహిక రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలన్ని కలెక్టర్ పి.అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. గురువారం యోగాంధ్ర కార్యక్రమంపై కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 8.5 లక్షల మందిని యోగా ఔత్సాహికులను నమోదు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా ఇప్పటి వరకూ 3 లక్షల మంది మంది నమోదు పూర్తయిందన్నారు. ఈ నెల 26 నుంచి గ్రామ స్థాయిలో నిర్వహిస్తున్న యోగా పోటీలను రేపట్లోగా అన్ని గ్రామాల్లో పూర్తి చేసి విజేతల వివరాలు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. గ్రామ స్థాయిలో విజేతలకు జూన్ రెండు నుంచి మండల స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు.

గ్రేడ్-1 మున్సిపాలిటీగా నరసరావుపేట

విశాలాంధ్ర - నరసరావుపేట : ఆంధ్రప్రదేశ్‌లో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పంచాయతీలుగా ఉన్న గిద్దలూరు, ఎర్రగుంట్లను గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా, నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలుగా స్థాయి పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణమే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్‌లు జారీ చేశారు.

31నే పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-దుర్గి: ఎన్టీఆర్ భరోసా మే నెల పెన్షన్ పంపిణీ ఈనెల 31నే ఉంటుందని ఎంపీడీఓ శివప్రసాద్ గురువారం తెలిపారు. జూన్ 1వ తారీకు ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే పంపిణీ చేస్తారని,పెన్షన్ నగదు 30వ తారీకు సచివాలయాల బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. మండలంలో 6621మంది పెన్షన్లు దారులకు రూ. 2 కోట్ల 89 లక్షల రూ. 68,500 పంపిణీ చేయడానికి కేటాయించారని తెలి పారు. గ్రామంలో లేని పెన్షన్ దారులు ఎక్కడ ఉన్నా 31నే పింఛన్ తీసుకోవాలని కోరారు.

ప్రైవేటు బడుల్లో విద్యాహక్కు చట్టం ప్రవేశాలకు

300 మంది విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - నరసరావుపేట : విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు పాఠ శాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 25శాతం ఉచిత ప్రవేశాలకు పల్నాడు జిల్లాలో 300 మంది విద్యార్థుల ఎంపిక అయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్ చంద్రకళ, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డి నేటర్ సుబ్బారావు తెలిపారు. ఎంపిక అయిన విద్యార్థుల మొబైల్ నెంబర్‌కి మెసేజ్ పంపబడినవని తెలియచేశారు. విద్యార్థుల జాబితా మండల కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలియచేశారు. ఎంపిక అయిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తగు ఆధారాలతో జూన్ మొదటి వారం లోపు పాఠశాలలో సంప్రదించి అడ్మిషన్ నిర్ధారించుకోవాలని, సదరు విషయాన్ని మండల కార్యాలయాలలో తెలియచేసి ఆఫ్లైన్‌లో కూడా నిర్ధారించాలని తెలియచేశారు. ప్రైవేటు పాఠశాలల వారు తగు కారణం లేకుండా అడ్మిషన్ తిరస్కరించరాదని తెలియచేశారు. మండలధికారులు విద్యార్థులందరూ చేరేలా చర్యలు తీసుకోవాలని తెలియచేశారు.

రేషన్ పంపిణీలో నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - రెంటచింతల : మండల పరిధిలోని రేషన్ డీలర్లందరూ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని తహసీల్దార్ దొప్పలపూడి మేరీ కనకం అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రేషన్‌డీలర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి రేషన్ షాపుల వద్దే రేషన్ పంపిణీ జరుగుతుందన్నారు. డీలర్లు ఈ పాస్, కాటా మిషన్ సక్రమంగా పని చేస్తుంది లేనిదీ పరిశీలించుకోవాలన్నారు. ప్రతి రేషన్ షాపులో స్టాక్ బోర్డ్ కచ్చితంగా పెట్టాలని, షాప్ పరిధిలో 65 సం వత్సరాలు పై బడిన వారికి, వికలాంగుల జాబితా తీసుకొని వారికి 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు సరుకులు వారి ఇంటి వద్దే ఇవ్వాలన్నారు. రేషన్ షాప్ నీట్గా ఉంచుకుని సరుకులు పాడవకుండా చూడాల న్నారు. ప్రతీ డీలరు 1వ తేదీ నుంచి 15 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 వరకు షాపు తెరిచి ఉంచి కార్డు దారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు. పని దినాలలో షాపు ను మూసి ఉంచితే తగు చర్యలు తీసు కుంటామన్నారు. షాప్ కి 2 సీసీ కెమె రాలు ఏర్పాటు చేసుకోవాలని, సరు కుల పంపిణీలో ఎటువంటి అవకత వకలకు పాల్పడకూడదన్నారు. ఈ సమావేశం లో మండలంలోని రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

కడప అమీన్‌పీర్ దర్గాను సందర్శించిన చీఫ్‌విప్ జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : ప్రసిద్ధి గాంచిన కడప నగరంలోని అమీన్ పీర్ (పెద్దదర్గా)ను ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సందర్శించారు. గురువారం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, డీసీసీబీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావుతో కలిసి ఆయన దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత అయనకు దర్గా నిర్వాహకులు ముస్లిం సంప్రదాయ పద్దతిలో స్వాగతం పలికారు. దర్గా చారిత్రక, సాంస్కృతిక విశిష్టతను వివరించారు. అనంతరం దర్గా సాంప్రదాయం పాటిస్తూ జీవీ ఆంజనేయులు, మక్కెనకు తలపాగా చుట్టి సత్కరించారు. అనంతరం పెద్ద దర్గాలోని హజరత్ పీరుల్లామాలిక్ సాహెబ్ మజార్‌ను దర్శించుకుని చాదర్ సమర్పించి దర్గా పీఠాధిపతి ఆరిఫుల్లా హుస్సేనీ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ. పెద్దదర్గాను సందర్శించడం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అక్కడి ప్రశాంత, ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతో ఆకట్టుకుందన్నారు. కడపలో తొలిసారి నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కావడం పట్ల చాలా ఆనందం గా ఉంద న్నారు. రాష్ట్ర ప్రజలందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో జీవించాలని చీఫ్ విప్ జీవీ ప్రార్థించా అన్నారు.

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ అధ్వర్యంలో

మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర - వినుకొండ : డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు మాట్లాడుతూ పి. అరుణ్ బాబు ఐఎఎస్, జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ వారి అధేశాలమేరకు వినుకొండ శాసన సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ జి.వి. ఆంజనేయులు అధ్వర్యంలో ఈ నెల 31 శనివారం స్థానిక గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఆవరణలో మెగా జాబ్‌డ్రైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మెగా జాబ్‌డ్రైవ్‌ను వినుకొండ నియోజక వర్గ పరిసర ప్రాంత యువతీ, యువకులు అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా కోరారు. ఈ జాబ్ మేళాకు సుమారు 26 కంపెనీలు పాల్గొంటున్నాయి. ఉదాహరణకు టెక్ మహేంద్ర,వి చేంజ్ సొల్యూషన్, హెటిరో డ్రగ్స్, మాస్టర్ మైండ్, వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలిపారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 - 40,000 రూపాయల వరకు ఉండవచ్చని అన్నారు.

ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్న 18-40 సం.ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకాగలరు. శనివారం సమయం ఉదయం 9 గం నుండి సాయంత్రం 04 గం వరకు ఇంటర్వ్యూలు జరుగును. స్థలం. గవర్నమెంట్ జూనియర్ కళాశాల, బస్ స్టాండ్ దగ్గర, వినుకొండ , పల్నాడు జిల్లా. సంప్రదించవలసిన నంబర్లు డి. జానీ బాషా 9951214919, జె.సురేష్ 9100566581 ఏ. రమ్యా: 7702921219 ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.

పిడుగురాళ్ల మండలం

సీపీఐ కార్యదర్శిగా అక్కినపల్లి

విశాలాంధ్ర - పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండల భారత కమ్యూ నిస్టు పార్టీ కార్యదర్శిగా పార్టీ సీనియర్ నాయకులు అక్కినపల్లి బాలయ్య ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. సీపీఐ పిడుగురాళ్ల మండల మహాసభ సందర్భంగా మండల కమిటీ ఏర్పాటుపై పార్టీ నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బాలయ్య తోపాటు 13 మందిని నూతన కమిటీకి ఎంపిక చేశారు. కమిటీకి షేక్ హసన్, గంగాధర్, ఆలకుంట శ్రీను, రవి, చల్లా గురువారెడ్డి, గొట్టిముక్కుల రాజు, కరిముల్లా, వల్లెపు యల్లారావు, షేక్ సైదాలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణా రెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కొమెర వెంకట్రావు, గంగాధర్, షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారులు ప్రశ్నించాలి

విశాలాంధ్ర - చిలకలూరిపేట : కొనుగోలు చేసే వస్తువుల నాణ్యత, ధరలను ప్రశ్నించే హక్కు వినియోగదారులకు ఉంటుందని వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం అధ్యక్షుడు మురికిపూడి ప్రసాద్ చెప్పారు. ఫోరం ఆధ్వర్యంలో పెట్రోల్ కొనుగోలు చేసినప్పుడు ఎలా తనిఖీ చేసుకోవాలో అనే విషయంపై పట్టణంలోని కేబీ రోడ్డులో అవగాహన కార్యక్రమం, కరపత్రాల పంపిణీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకులో పెట్రోలు, డీజిల్ కొనుగోలు చేసేటప్పుడు పెట్రోల్ నాణ్యతను పరీక్షించుకోవడం, బంకులో ఉండే ఇతర వసతులను తెలుసుకొని ఉపయోగించుకోవడం, ఏదైనా నష్టపోయామనుకుంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫోరం ఉపాధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్, కార్యదర్శి రవినాయక్, కోశాధికారి బేబి విక్రమ్, సహాయకార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కడప మహానాడులో విజయవాడ మాజీ ఎమ్మెల్యే స్టేజీ పై కుప్పకూలిన ఘటన

వెంటనే స్పందించి ప్రథమ చికిత్స అందించిన ఎమ్మెల్యే చదలవాడ

విశాలాంధ్ర-నరస రావుపేట : కడపలో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న కడప మహానాడు వేదికపై పార్టీ ప్రసంగం జరుతున్న క్రమంలో విజయవాడ మాజీ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఆకస్మికంగా కుప్పకూలారు. ఘటన చూసిన వెంటనే సీఎం చంద్ర బాబు వేదిక మీదున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందను ప్రథమ చికిత్స చేయాలని ఆదేశించడంతో స్పందించిన చదలవాడ ప్రాథమిక చికిత్స అందించారు. దగ్గరలోని సన్‌రైజు హాస్పిటల్‌కు తీసుకువెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం వైద్యులు సకాలంలో తీసు కొనిరావడం వలన జలీల్ ఖాన్ ఆరోగ్యానికి ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. హాస్పిటల్‌లో జలీల్ ఖాన్ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబుకు కేంద్ర కార్యాలయానికి సమాచారం అందిస్తున్నారు.

రెంటాల సాఫ్టవేర్ ఉద్యోగి మూరం అమరలింగారెడ్డి మృతి

విశాలాంధ్ర - రెంటచింతల : మండలంలోని రెంటాలకు చెందిన సాఫ్టవేర్ ఉద్యోగి బుధవారం మృతి చెందాడు. మూరం అమరలింగారెడ్డి (23) హైదరాబాదులో తన కంపెనీలో రాత్రి వేళ విధులలో ఉన్నారు, ఉదయం 8 గంటలకు గుండెనొప్పి రావటంతో క్షణాలలో మృతిచెందినట్లు కుటుంబీకులు వెల్లడించారు. మృతుడు అవివాహితుడు, కుటుంబానికి అండగా ఉంటాడని భావించి ఉన్నత చదువులు చదివించిన తల్లిదండ్రులు చెంచి రెడ్డి, రమణమ్మ ఘోర ఘటనను తలుచుకుని దుఃఖసాగరంలో మునిగిపోయారు.

ఘనంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చిలకలూరిపేట : మాజీ మంత్రి, ఎమ్మె ల్యే ప్రత్తి పాటి పుల్లారావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రత్తిపాటి గార్డెన్స్ లో ఎమ్మె ల్యే ప్రత్తి పాటి పుల్లారావు జన్మదినం సందర్భంగా శంకరకంటి ఆసు పత్రి వారి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వేలా దిమంది ప్రజలు శిబిరానికి హాజరయ్యారు. శిబిరానికి హాజరైన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కంటి శు క్లాల ఆపరేషన్లకు ఎంపికైన వారికి త్వరలోనే తేదీలను కేటాయి స్తామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఈ వేడుకల్లో టీడీపీ నాయకులు, నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను మాజీ మార్కెట్ చైర్మన్ సదా శివ రావు, మున్సిపల్ చైర్మన్ రఫాని కట్ చేసి నాయకులకు అందించారు. పేద ప్రజల మధ్య జరిగిన ఈ పుట్టినరోజు వేడుకల్లో, వారు ఎమ్మెల్యే ప్రత్తి పాటికి సామూహికంగా శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మి కులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని భాస్కర్ ఫ్యాన్సీ వద్ద ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో 100 కేజీల లడ్డు జున్ను కేకును కట్ చేసి పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బిస్కెట్లు, పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

పోలీసుల అదుపులో రెండు బుసక లారీలు

విశాలాంధ్ర - పొన్నూరు : పొన్నూరు అర్బన్ పోలీసులు గురువారం అనుమతి లేని రెండు బుసక లారీలను స్వాధీనం చేసు కున్నారు. వాటిని పొన్నూరు అర్బన్ స్టేషన్‌కు తరలించారు. ఎటు వంటి అనుమతి పత్రాలు లేకుండా పట్టణంలో జోరుగా తిరుగుతున్న బుసక లారీలను సమాచారం మేరకు అదుపులోకి తీసుకున్నట్లు అర్బన్ పోలీసులు మీడియాకు తెలిపారు. లారీలు ఎవరివి? బుసకను ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? అనే కోణంలో విచారిస్తున్నారు. పట్టణ ప్రాంతంలో ఇసుక, బుసక, గ్రావెల్, మట్టిని యదేచ్ఛగా తరలించడం వలన ఇప్పటికే పలు ప్రాంతాలలో ప్రమాదాలు జరగటం గమనార్హం. వీటిపై పోలీసులు చర్యలు చేపట్టటం లేదని పలు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీసు, సంబంధిత శాఖల అధికారులు అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న లారీలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

1 నుంచి బస్సులోనే కార్గో సర్వీస్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏపీఎస్ ఆర్టీసీ జూన్ 1వ తేది నుంచి బస్సులోనే కార్గో సర్వీస్ ప్రవేశపెట్టినట్లు గుంటూరు-2 డిపో మేనేజర్ షేక్ అబ్దుల్ సలామ్ ఒక ప్రకటనలో తెలిపారు. కండక్టర్ లేక టీమ్ డ్రైవర్ ద్వారా 5 కేజీల లోపు లగేజిని ఎక్కడి నుంచి ఎక్కడికైనా పంపించవచ్చన్నారు. దూరాన్ని బట్టి లగేజ్ చార్జీలు ఉంటాయని, 250 గ్రాములు వరకు ఉన్న లగేజిని కొరియర్ గాను, 250 గ్రాముల నుంచి 5 కేజీల వరకు ఉన్న లగేజిని పార్సెల్ గాను పిలుస్తారన్నారు. 75 కిలోమీటర్లు వరకు 250 గ్రాములకు రూ.60లు, అదే దూరానికి 5 కేజీల వరకు రూ.80లు, 76 కిలోమీటర్లు నుంచి 200 కిలోమీటర్లు వరకు 250 గ్రాముల వరకు రూ.90లు, అదే దూరానికి 5 కేజీల వరకు రూ.95లని అన్నారు. 201 కిలోమీటర్లు నుంచి 500 కిలోమీటర్లు వరకు 250 గ్రాముల వరకు రూ.120లు, అదే దూరానికి 5 కేజీల వరకు రూ.175లని, 500 కిలోమీటర్లు దాటితే 250 గ్రాముల వరకు రూ.150లు, అదే దూరానికి 5 కేజీల వరకు రూ.275లు వసూలు చేయడం జరుగుతుందన్నారు. మీ లగేజ్ క్షేమంగా, భద్రంగా, అతి తక్కువ సమయంలో గమ్యస్థానానికి చేర్చబడుతుందని తెలిపారు. పార్సెల్ లేదా కొరియర్ బుక్ చేసుకొనేటప్పుడు, లగేజ్ ఇచ్చే వ్యక్తి, లగేజ్ తీసు కొనే వ్యక్తి తమ ఫోన్ నెంబర్లను ఇవ్వాల్సి ఉంటుందని, లగేజ్ బుక్ చేయగానే ఆ సమాచారం మెసేజ్ రూపంలో రిసీవర్ ఫోన్‌కి చేరుతుం దన్నారు. లగేజ్ తీసుకొనేటప్పుడు తన సెల్ నెంబర్ చెప్పి లగేజ్ తీసుకో వాలని సూచించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-రొంపిచర్ల : నరసరావుపేటలో వచ్చే నెల7న జరిగే సిపిఐ నరసరావుపేట నియోజక వర్గ మహాసభలను జయప్రదం చేయాలంటూ గురు వారం మండలంలో కరపత్రాలు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో జరిగిన ఈ కార్యక్ర మంలో పాల్గొన్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం, ఇండ్ల స్థలాల కోసం, అనేక కాలనీల నిర్మాణం కోసం సిపిఐ నిరంతరం పోరాటం చేసి సాధించిందని అన్నా రు. నరసరావుపేట నియో జకవర్గ అభివృద్ధికి సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని, నాగార్జున సాగర్ సాధిం చటంలో సిపిఐ కీలక పాత్ర పోషిం చిందని అన్నారు. వచ్చే నెల 7న నరసరావుపేటలో జరిగే ఈ మహా సభలో సిపిఐ నాయకులు, కార్యక ర్తలు, సానుభూతి పరులు, అభి మానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం గ్రామం లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి చక్ర వరం సత్యనారాయణ రాజు, సిపిఐ ఏరియా సీని యర్ నాయకులు ఉప్పల పాటి రంగయ్య, ప్రజా నాట్యమండలి నాయకులు షేక్ చిన్న జాన్ సైదా, మండల నాయకులు పిడెం హుస్సేన్, మధుసూదనరావు పాల్గొన్నారు.

బిస్కెట్లపై 18 శాతం జీఎస్టీ అన్యాయం

- జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్యక్షులు హరిబాబు

విశాలాంధ్ర - గుంటూరు వైద్యం : చిన్న పిల్లలు తినే బిస్కెట్ల మీద 18 శాతం జీఎస్టీ విధిం చటం అన్యాయమని, దానిని 5శాతానికి తగ్గించా లని జాతీయ వినియోగదారుల సమాఖ్య ఉపాధ్య క్షులు చదలవాడ హరిబాబు కోరారు. ఈ మేరకు గురువారం సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ గుంటూరు కార్యాలయంలో 'ప్రీ జీఎస్టీ దినోత్సవ' సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన చదలవాడ హరిబాబు మాట్లాడుతూ అత్య వసర ప్రాణ రక్షణ మందులు, హ్యాండ్లూమ్ ఉత్ప త్తుల ధరలపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5శాతం జీఎస్టీని తీసివేయాలన్నారు. అంతేకాకుండా వైద్య సేవలపై కొంతమంది డాక్టర్లు, ఆసుపత్రి యాజ మాన్యం రోగులు నుంచి జీఎస్టీ వసూలు చేయటం దారుణమన్నారు. వసూలు చేసిన డబ్బు వారి జేబు లో వేసుకోవటం దురదృష్టకరమని హరిబాబు ఆవే దన వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిపై ఫిర్యాదులు వస్తే మేము ఇచ్చిన ఫిర్యాదుపై ఆసుపత్రి యాజమాన్యంపై కేసులు పెట్టాలని జీఎస్టీ కమిషనర్‌ను కోరారు.

జాయింట్ మెజర్‌మెంట్ సర్వేను ప్రారంభించాలి

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : జాతీయ రహదారి ఎన్‌హెచ్ 544డి వినుకొండ నుంచి గుంటూరు వరకు నాలుగు లైన్ల రహదారి కొనసాగింపులో జిల్లా పరిధి లోని రహదారి విస్తరణ ప్రాంతంలో జాయింట్ మెజర్‌మెంట్ సర్వేను వెంటనే ప్రారంభం చాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఎన్‌హెచ్ 544డి గుంటూరు వరకు కొనసాగింపు పనులపై జాతీయ రహదారులు, రెవిన్యూ అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి ఎన్‌హెచ్ 544డి గుంటూరు వరకు నాలుగు లైన్ల రహదారిగా కొన సాగింపునకు సం బంధించి 18 కిలోమీటర్లు జిల్లా పరిధిలోని మేడికొండూరు, ఫిరంగి పురం మండలాలలో ఉందన్నారు. రహదారి విస్తరణ సంబంధించి ఇప్పటికే భూసేకరణ నోటిఫికే షన్ జారీ చేయడం జరిగిందని, దీనిపై వచ్చిన రెండు అభ్యంతరాలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. భూసేకరణ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు పక్కకు తరలిం చడానికి విద్యుత్ శాఖ అధికారులతోను, పైపులైన్లు, కాలువలకు సం బంధించి ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లతో ఎస్టిమేషన్లు తయా రుచేయించాలన్నారు. అదేవిధంగా రహదారి విస్త రణ వల్ల నిర్మాణాలు కోల్పోతున్న వారికి అం దించాల్సిన నష్టపరి హారంపైన ఆర్ అండ్ బీ అధికారులతో ఎస్టిమేషన్లు సిద్ధం చేయించాలన్నారు. రెవెన్యూ అధి కారులు సంబంధిత శాఖల అధికారు లను సమన్వయం చేసుకొని జాయింట్ మెజర్‌మెంట్ సర్వే ద్వారా సోమ వారం నుంచి ఎస్టిమేషన్ సిద్ధం చేసే పనులను ప్రారంభించి నిర్దేశిత సమయంలో పూర్తి చేయా లని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.ఎస్.కె ఖాజా వలి, జాతీయ రహదా రుల పీడీ పార్వతీశం, ఆర్డీఓ కె.శ్రీనివాసరావు, ఫిరంగిపురం, మేడికొండూరు తహశీల్దార్లు ప్రసాదరావు, హరిబాబు, కలెక్టరేట్ జి.సెక్షన్ సూపరింటెండెంట్ శిరీష పాల్గొన్నారు.

మహిళా కమీషన్ చైర్‌పర్సన్‌ను కలిసిన మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : ఆంధ్ర ప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ గా పదవీ బాధ్య తలు స్వీకరించిన రాయపాటి శైలజను ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ సూర్యకుమారి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఇరువురూ మహిళా కమిషన్‌కు సంబం ధించిన విధివిధానాల గురించి చర్చించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళా కార్మి కులకు సంబంధించి వారి పని ప్రదేశంలో ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు తదితర సమ స్యల పట్ల స్పందించుటకు 'అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని సెక్రటరీ చైర్‌పర్సన్‌ను కోరారు. అదే విధంగా మహిళా కమిషన్ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక తదితర విషయాలపై కూడా చర్చించారు.

పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు

- జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ భార్గవ్ తేజ

విశాలాంధ్ర - గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రతి నియో జకవర్గంలో ఎంఎస్ఎంఈ క్లస్టర్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధ్యక్షతన గురువారం నిర్వ హించిన జిల్లా ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమో షన్ కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జరిగింది. సమా వేశంలో అజెండాకు సంబంధించి చర్చించిన అంశా లపై జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంఎస్ఎంఈ క్లస్టర్లు ఏర్పాటుకు అనుకూలమైన భూములను పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ వెంటనే గుర్తించాలన్నారు. సింగిల్ డెస్క్‌లో పరిశ్రమల అను మతుల దరఖాస్తులను సంబంధిత శాఖలు సక్రమం గా వెరిఫికేషన్ చేసి పెండింగ్ లేకుండా నిర్దేశిత సమయంలో సక్రమంగా పరిష్కరించాలన్నారు. రూ. 55,68,580లు మంజూరు చేస్తూ సమావేశంలో ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ ఆమోదించారు.

విలేకరులు కావలెను

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన మండలాలు :

బాపులపాడు, కోడూరు, గూడూరు, నాగాయలంక, నందివాడ, తోట్లవల్లూరు, ఉంగుటూరు

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

విశాలాంధ్ర జిల్లా కార్యాలయం

ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం వాడాలి : నవీన్

విశాలాంధ్ర-గన్నవరం : రైతులు నూతన పరిజ్ఞానని వాడితే ఎక్కువ దిగుబడి వస్తుందాని డా బి నవీన్ అన్నారు. గన్నవరం రోటరీ క్లబ్ ఆడిటోరియం లో కేంద్ర వ్యవసాయ శాఖ ఆదేశాల ప్రకారం గన్నవరం వ్యవసాయ శాఖ ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞం ఘంటల వికసిత్ కృషి సంకల్పం అభియాన్ వ్యవసాయ అధికారి రజని డా బి నవీన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా బి నవీన్ మాట్లాడుతూ రైతులు వివిధ పంటల లో సార్వా సాగుకు కావలిసిన నూతన సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకోవాలని సూచించారు. వ్యవసాయ అనుభంద శాఖలు ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలుసుకుని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి సుధారాణి, ఆత్మ డైరెక్టర్ నరసింహారావు డిడి ఏ జ్యోతి రమణి ఏ డి ఏ శ్రీనివాసరావు, ఏ ఒ పద్మజ, యంపిటిసి సభ్యులు పడమట రంగారావు, రజని, హరిచంద్ర గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

దివిసీమ రైతులకు అందుబాటులో గ్రోమోర్ ఎరువులు

విశాలాంధ్ర-అవనిగడ్డ: దివిసీమ రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని కోరమండల్ వారి మన గ్రోమోర్ షాప్ ద్వారా రైతులకు ఎరువులు పురుగుమందులు అందుబాటులోకి సరసమైన ధరలకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు రీజనల్ జోనల్ కంట్రోలర్ సత్యనారాయణ అన్నారు. గురువారం డీఎస్పీ ఆఫీస్ సమీపంలో అజంతా స్టూడియో పక్కన ప్రారంభించి మాట్లాడారు. కోరమండల్ షాపులో రైతులకు రసాయనిక ఎరువులతోపాటు సేంద్రియ మరియు జీవన ఎరువులు. స్ప్రేయర్లు. తార్పల్లిని పట్టాలు. పశువుల దాన. డ్రోన్ పిచికారి సేవలు. మరియు అన్ని రకాల వాహనాల ఇన్సూరెన్స్ లు సరసమైన ధరలకే రైతులకు అందించడం జరుగుతుందని చెప్పారు. ఏరియా మార్కెటింగ్ రిటైలర్ ఆఫీసర్ వెంకటరమణ రావు మాట్లాడుతూ రైతుల అవసరం మేరకు మా యొక్క స్టోర్ మేనేజర్ బాబు. ఎఫ్ ఎస్ ఏ రామారావు వచ్చి మీ పంట పొలాలను పరిశీలించి సూచనలు సలహాలు అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఈ సదా అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో రిటైలర్ కంట్రోలర్ ఆఫీసర్ శేషు లతోపాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనగా రైతుల యొక్క రైతులు యొక్క వాణిజ్య పంటలపై అనుమానాలను నివృత్తి చేసుకున్నారు,

ఉత్సాహంగా వేసవి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-పమిడిముక్కల: గ్రంథాలయాల్లో వేసవి శిక్షణా శిబిరాలు ఉత్సాహం గా కొన సాగుతున్నాయి.గురువారం పమిడిముక్కల గ్రంథాలయం లో విద్యార్థులు చెస్,క్యారమ్స్ ఆటలతో ఉత్సాహంగా గడిపారు. కపిలేశ్వరపురం, మేడూరు గ్రంథాలయాలలో ఆటలు పాటలు పాడించారు.ఈ కార్యక్రమంలో పమిడిముక్కల గ్రంథాలయాధికారి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పోతిన చిన్నానగర్ ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - విజయవాడ (వన్‌టౌన్): నూతనంగా ఏదైనా కాలనీ లేదా నగర్ లాంటి నిర్మాణాలు చేపట్టినా అలాంటి ప్రాంతాలకు ప్రత్యేక హోదా లేదా గుర్తింపు తెచ్చేది కేవలం వాటి ఉనికిని చాటేలా నిర్మించే ఆర్చిలేనని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. న్యూ చాంద్ హోటల్ అధినేత షేక్ హంది దంపతులు, వేలాది రూపాయలు వెచ్చించి ఆర్చి నిర్మాణం కోసం ముందుకు వచ్చారు. మిల్క్ ఫ్యాక్టరీ సమీపంలోని సి వి ఆర్ ఫ్లై ఓవర్ పక్కన ఉన్న సాయి అమరావతి హైట్స్, అస్త్ర అపార్ట్మెంట్ ,విఘ్నేష్ హైట్స్ నివాసితుల సంక్షేమం కోసం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు చొరవతో రూ 44 లక్షల 35 వేల వ్యయంతో పక్కా సి సి రోడ్డు నిర్మించగా ఆ రోడ్డుకు పోతిన చిన్నా పేరు పెట్టిన విషయం తెల్సిందే, ఐతే ఈ ప్రాంతానికి వన్నె తెచ్చేలా ఆ పేరుతో ఓ ఆర్చి నిర్మించాలనే ప్రతిపాదనలు సాయి అమరావతి హైట్స్ ప్రతినిధులు తెరపైకి తెచ్చారు.

ఐతే అదే అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న న్యూ చాంద్ హోటల్ అధినేత ఆ ఖర్చు మొత్తాన్ని తానే భరించి ఆర్చి నిర్మాణం చేపట్టి దానికి గురువారం శంఖుస్థాపన చేసిన హంది దంపతులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్షద్ , సాయి అమరావతి హైట్స్ ప్రెసిడెంట్ వాండ్రసి సూర్య ప్రకాశరావు, సెక్రటరీ ఇమ్మంది ఉమాశంకర్, వైస్ ప్రెసిడెంట్ కనిశెట్టి రమేష్ , కమిటీ సభ్యులు, అస్త్ర అపార్ట్మెంట్ ప్రతినిధులు యేమినేని వెంకట రమణ,బొలిశెట్టి బ్రహ్మానందం, విఘ్నేష్ హైట్స్ ప్రతినిధులు ఎమ్ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది సత్యనారాయణ, మూడు అపార్ట్మెంట్ల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అగినపర్రు పాఠశాలకు ప్రింటర్ వితరణ

విశాలాంధ్ర-పమిడిముక్కల: అగినపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు పూర్వపు విద్యార్థి, ప్రస్తుతం గోగినేనిపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు రూ.పన్నెండు వేలు విలువచేసే ప్రింటరు ను పాఠశాలకు వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువిన ,తాను పనిచేసిన పాఠశాలకు నిత్యం అవసరమయ్యే పోటోస్టాట్, జి.ఓ.ల కాపీలు బయటి నుంచి తీసుకురావాలంటే ఇబ్బంది గుర్తించానని అందుకే ప్రింటర్ పాఠశాల కు అందజేశానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్వీ ఎస్ ఎస్ ఫణి కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు అబుసప్తిన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-ఉయ్యూరు : ఉయ్యూరు గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. కథల పుస్తకాలు, వేమన పద్యాలు చదివించి వాటిలో నీతిని తెలుగు ఉపాధ్యాయురాలు కె. సుజాత తెలిపారు. ఈ సందర్భంగా యోగా వల్ల ప్రయోజనాలు వివరించి యోగాభ్యాసన చేయించారు. గ్రంథాల య అధికారి బి.రమణి, సిబ్బంది పాల్గొన్నారు.

డెట్టాల్ బ్రాండ్ అంబాసిడర్‌గా కెప్టెన్ కూల్ ఎంఎస్ ధోనీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): క్రికెట్ దిగ్గజం, భారతదేశపు ఒరిజినల్ కెప్టెన్ కూల్ మహేంద్ర సింగ్ ధోనీని తమ డెట్టాల్ సబ్బులు, బాడీవాష్, హ్యాండ్ వాష్ శ్రేణి కోసం బ్రాండ్ అంబాసిడర్ గా ప్రముఖ బ్రాండ్ డెట్టాల్ ప్రకటించింది. మొదటిసారిగా చేస్తున్న ఈ సహకారం గొప్ప కూల్ దిగ్గజాన్ని, నమ్మకమైన కూల్ బ్రాండ్ ను ఒక చోటకు తెచ్చింది. ఈ బంధంపై మహేంద్ర సింగ్ ధోనీ మాట్లాడుతూ, డెట్టాల్ వారి కొత్త క్యాంపైన్ డెట్టాల్ ఐసీ కూల్ కోసం డెట్టాల్ తో జతకట్టడం ఎంతో ఉత్సాహంగా ఉందని అన్నారు. డెట్టాల్ ఐసీకూల్ కూల్ గా ఉండటానికి పరిపూర్ణమైన పరిష్కారం అందిస్తుందని పేర్కొన్నారు.

దక్షిణ భారతదేశానికి విస్తరించిన శామ్సంగ్ సాల్వ్ ఫర్ టుమారో సీజన్ 4

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): శామ్సంగ్ 'సాల్వ్ ఫర్ టుమారో' సీజన్ 4 దక్షిణ భారతదేశానికి విస్తరించింది. ఈ కార్యక్రమం యువత ఆధారిత ఆవిష్కరణలకు దోహదపడుతూ, సామాజిక ప్రభావాన్ని కలిగించే పరిష్కారాలను ప్రోత్సహిస్తోంది. హైదరాబాద్లోని ప్రగతిశీల విద్యాసంస్థల్లో, బెంగళూరులోని ప్రముఖ టెక్నాలజీ కేంద్రాలలో, విద్యార్థులు సానుభూతి, ప్రయోజనం, డిజైన్ థింకింగ్ సూత్రాల ఆధారంగా స్థానిక సమస్యలకువినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు ముందుకొస్తున్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 'సాల్వ్ ఫర్ టుమారో' రోడ్ షో సందర్భంగా, వందలాది మంది విద్యార్థులు డిజైన్ థింకింగ్ వర్క్ షాప్ లో పాల్గొని, ప్రస్తుత పరిస్థితులను ప్రశ్నిస్తూ, ప్రాథమిక జీవితంలో ఎదురయ్యే సమస్యలకు సృజనాత్మక పరిష్కారాలను కనుగొన్నారు.

రియల్‌మీ జిటి 7 సిరీస్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ: రియల్‌మీ అనేది భారతీయ యువతలో అత్యధిక పేరు గాంచిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది బుధవారంనాడు ఊహించని రియల్‌మీ జిటి 7 సిరీస్‌ను ఇండియాలో లాంచ్ చేసింది. అది పారిస్‌లో చేసిన గ్లోబల్ లాంచ్‌తో సింక్ అయి ఉంటుంది. రియల్‌మీ జిటి 7 డ్రీమ్ ఎడిషన్‌ను ఆస్టన్ మార్టిన్ ఫార్ములా వన్ టీమ్‌తో కలిసి సృష్టించింది. ఏఎంఎఫ్ 1 సహ బ్రాండెడ్ స్మార్ట్‌ఫోన్‌గా పరిచయం చేసింది. ఇండియాలో మీడియా టెక్ డిమెన్సిటీ 9400ఈని అందించే తొలి భారతీయ ఫోన్ ఇదేనని మార్కెటింగ్, కార్పొరేట్ కమ్యూనికేషన్లకు మీడియా టెక్ డైరెక్టర్ అనుజ్ సిద్ధార్ధ్ అన్నారు. రియల్‌మీ జిటి 7కు 7000ఎంఏహెచ్ టైటాన్ బ్యాటరీతో పాటు120డబ్ల్యు అల్ట్రా చార్జ్ కూడా ఉంటుంది. అది కేవలం 14 నిమిషాలలో 50% శక్తిని అందిస్తుంది. 40 నిమిషాలలో 100%ని అందిస్తుంది. 8జీబీ256జీబీ, 12జీబీ256జీబీ, 12జీబీ512జీబీ కాన్ఫిగరేషన్లలో, రూ. 28,999 నుంచి మొదలవుతుంది. మొదటి అమ్మకం 30, మే 2025 మధ్యాహ్నం 12 నుంచి మొదలవుతుంది.